

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక :95 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 04-04-2026 | పేజీలు :12 | వెల :03/-


అగ్రస్థానాల్లోనే అభిషేక్, ఇషాన్








# పాల ఉత్పత్తిదారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి


హైదరాబాద్, ఏప్రిల్ 03 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు చైర్మన్ డాక్టర్ మీనేష్ సి. షా , మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయతీర్థ చారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా పాడి పరిశ్రమను ఏ విధంగా అభివృద్ధి చేయాలి, పాడి రైతులకు మద్దతుగా తీసుకోవలసిన చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పాడి రంగాన్ని ఆధునీకరించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచాలని, తద్వారా రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన కీలకమైన అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ మరియు జాతీయ సంస్థల మధ్య సమన్వయం పెరగాలని, తద్వారా అత్యాధునిక సాంకేతికతను స్థానిక



రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని చర్చించారు. ముఖ్యంగా పాల సేకరణ కేంద్రాలను పటిష్టం చేయడం, నాణ్యమైన పశుగ్రాసం పంపిణీ మరియు పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# సూక్ష్మ సేద్యంలో ఏపీ టాప్

అమరావతి, ఏప్రిల్ 03: సూక్ష్మ సేద్యంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అమలులో దేశంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1.26 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం రికార్డు స్థాయిలో జరిగిందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించినందుకు ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవడం ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. దీని ద్వారా 1.08 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగిందని ఆయన తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా నీటి పొదుపే కాకుండా.. ఖర్చు కూడా తగ్గుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. అంతేకాకుండా ఆధునిక సాగుతో పాటు అధిక దిగుబడి, లాభాలు సాధ్యమవుతాయని వివరించారు. టమాటా, ఆయిల్ పామ్, మిర్చి పంటలకు ప్రోత్సాహకమన్నారు. ఈ సూక్ష్మ సేద్యం పప్పు ధాన్యాల వరకు విస్తరించిందని వివరించారు. రైతులకు రూ.1,030 కోట్ల మేర సబ్సిడీ అందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ ఈ సబ్సిడీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను



సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సూక్ష్మ సేద్యాన్ని మరింత విస్తరించాలని అధికారులకు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి రైతుకూ ఈ సబ్సిడీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సూక్ష్మ సేద్యాన్ని మరింత విస్తరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏపీని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలని ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఎఫ్-35 జెట్‌ను ఇరాన్ గుర్తించగలిగిందా



ఇంటర్నెట్ డెస్క్: రాడార్ సిగ్నల్స్‌కు అంత సులభంగా చిక్కని ఫైటర్ జెట్‌గా పేరుపొందిన ఎఫ్-35ని ఇరాన్ గగనతల వ్యవస్థలు కూల్చేశాయన్న వార్తలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. ఈ విషయాలపై యూఎస్ ఇంకా స్పందించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మిలిటరీ రంగ నిపుణులు పలు కీలక కామెంట్స్ చేస్తున్నారు. ఇరాన్ సరికొత్త వ్యూహాన్ని అనుసరించి ఎఫ్-35ల జాడను కనుగొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, ఏప్రిల్3: నగరవాసులకు ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ చేపట్టిన స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ



నేపథ్యంలోనే ట్రాఫిక్ నియమాల్లో తాత్కాలిక మార్పులు చేయడం జరుగుతోందని హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డెవిస్ తెలిపారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ - వే ట్రాఫిక్ నిబంధనలను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. భవిష్యత్‌లో శాశ్వతంగా అమలు చేయబోయే ట్రాఫిక్ మళ్లింపులపై పట్టు సాధించేందుకే ఈ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.పంజాగుట్ట నుండి వచ్చే వాహనాలు మాదాపూర్‌కు వెళ్లేందుకు గాను రోడ్ నెంబర్-2 లో డైవర్షన్ తీసుకోవాలి. అటు నుంచి ఇందిరానగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్-5, రోడ్ నెంబర్-10 మీదుగా రోడ్ నెంబర్-45 కు చేరుకని మాదాపూర్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

# వైసీపీ హయాంలో అన్నీ దొంగ సర్వే నెంబర్లే

**మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**

అమరావతి, ఏప్రిల్3 : ఏపీలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్రి కిట్టు వ్యవహారశైలిపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తండ్రీ కొడుకు తీరును చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు, ప్రస్తుత పరిణామాలను ప్రస్తావించారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..'కోర్టు



ఆదేశాల మేరకే కొబ్బరితోటలో మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాన్ని తొలగించారు. పోలీసుల పట్ల పేర్నినాని, పేర్ని కిట్టు ప్రవర్తించిన తీరును యావత్ ప్రజానీకం ఛీ కొడుతోంది. మీ హయాంలో దొంగ సర్వే నెంబర్లతో ప్లాట్లు వేశారు. బాధితులు నన్ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు.

# అమరావతిలో దోపిడీని అరికట్టాలి



అమరావతిలో రాజదానికి తాము ఎన్నడు వ్యతిరేకం కాదని, అయితే అక్కడ సీఆర్‌డీఏ పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహనరెడ్డి విమర్శించారు.అమరావతిలో రాజదానికి తాము ఎన్నడు వ్యతిరేకం కాదని, అయితే అక్కడ సీఆర్‌డీఏ పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహనరెడ్డి విమర్శించారు. నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లోని సమావేశ భవనంలో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలుపుతూ మావిగన పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని జగన కోరారన్నారు.

# మారనున్న నగర స్వరూపం



విజయనగరం నగరపాలక సంస్థ స్వరూపం మారనుంది. ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉండగా, ఇప్పుడు కొత్తగా మరో 12 డివిజన్లు పెరిగాయి.ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉండగా, ఇప్పుడు కొత్తగా మరో 12 డివిజన్లు పెరిగాయి. దీంతో మొత్తం డివిజన్ల సంఖ్య 62కు చేరనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే జీవోను విడుదల చేసింది. 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని దానికి 10 శాతం జనాభాను కలిపి డిజిజన్ల సంఖ్యను పెంచినట్లు జీవోలో పేర్కొంది. దీనిప్రకారం విజయనగరం నగరపాలక సంస్థ జనాభా 2011లో 2,44,598 మంది ఉన్నారు. దీనికి పది శాతం కలిపితే 2.69లక్షలకు పైగా జనాభా అవుతుంది. ఈ లెక్కన నగరంలో డివిజన్లు 50 నుంచి 62కు పెరగనున్నాయి.

# ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్‌రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.3000 కోట్ల ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలని సీపీ ఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆరోగ్యశ్రీ నిధులు విడుదల



చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ తమకు రావాల్సిన ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయనందుకు ఏప్రిల్ 1 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలను నిలుపుదల చేస్తూ ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యం నిర్ణయం తీసుకోవడంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రాలు రెండు సార్లు ఆరోగ్యశ్రీ నిధుల కోసమే సమ్మె చేయ దం దురదృష్టకరమన్నారు. ఈ రకంగా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడడం సరికాదని ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో పాతబస్తీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, నగర కార్యదర్శి టి.రాముడు, నాయకులు విజయ్, నగేష్, సాయిబాబా, సుధాకరప్ప, షరీఫ్, అబ్దుల్లా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులకు సన్మానం



**బండి ఆత్మకూరు ప ల్లెవెలుగు ఏప్రిల్ 3:**

పంచాయతీ గ్రామ సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా సర్పంచి దంపతులకు సన్మాన కార్యక్రమం జరిగింది. బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామ సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఆమె భర్త ఉప సర్పంచ్ కంచర్ల లింగారెడ్డిని గ్రామస్తులు గురువారం రాత్రి పండుగ వాతావరణం లో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యులను సైతం సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఐదేళ్ల సర్పంచి పదవి కాలంలో సర్పంచ్ దంపతులిరువు రు గ్రామాభివృద్ధి విషయంలో ఎనలేని కృషి చేశారని గ్రామస్థులు వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామంలో గతంలో పనిచేసిన కార్యదర్శులను సైతం గ్రామానికి రప్పించి వారిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం కూడా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ దంపతులను వార్డు సభ్యులను గ్రామ పురవీధులలో ఊరేగించారు.

## స్పెషల్ ఆఫీసర్ల నియామకంలో సడలింపు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3:**

గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకంలో ప్రభుత్వం సడలింపులు విధించింది. పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తూ రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ విషయంలో అధికారులు మార్పు చేసినట్లుగా తెలుస్తోంది. స్పెషల్ ఆఫీసర్లుగా మండల విద్యాశాఖ అధికారులను తొలగించినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండల పరిధిలోని సింగవరం సోమయాజులపల్లె గ్రామాలకు మండల విద్యాశాఖ అధికారి యశోదను నియమించారు. జిల్లా అధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారిని స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలను నుండి తప్పించి, రెండు గ్రామాలకు ఇతర శాఖలకు చెందిన అధికారులను ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్లుగా నియమించనున్నట్లుగా సమాచారం.?

## భానుడి భగభగ

**నిర్మానుష్యంగా రోడ్లు.. అల్లాడుతున్న ప్రజలు**

**పాణ్యం ఏప్రిల్ 3 పల్లె వెలుగు :**



భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ నిప్పులు కురిపిస్తున్నాడు. వడగాల్పులు, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి పెరిగిపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. అత్యవసరం అనుకుంటే ఉదయమే జనం ప్రయాణమవుతున్నారు. ఇండ్లల్లో ఉండేవారు ఏసీలు,కూలర్లను ఆశ్రయిస్తున్నారు. మరి కొంత మంది చెట్లకింద సేదతీరుతున్నారు. గత సంవత్సరం కంటే ఎండల తీవ్రత ఎక్కవగా ఉండడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. ముందు జాగ్రత్తలే మేలు. వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతిఒకరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తలనొప్పి, కండరాలు పట్టేయడం, వికారం, కళ్లుతిగడం,వాంతులు చేసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, శీతల పానీయాలకు బదులు మజ్జిగ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ఉత్తమమని, పండ్లు కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## విలాసారం సంధ్యారాణికి పితృ వియోగం

**మహబూబాబాద్, ఏప్రిల్ 03 పల్లె వెలుగు**



నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అయిన విలాసారం సంధ్యారాణి నాన్న శుక్రవారం పరమపదించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ మహమ్మద్ మొయినుద్దీన్, జాతీయ కోశాధికారి వి.త్రివిక్రమ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి సంపత్, తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు బుర్ర కళ్యాణి, హనుమకొండ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు అమరావతి, భూపాలపల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సరిత తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

# సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి

**ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం.**

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలు కల్పించాలి.**

**హాస్టళ్లలో పారిశుధ్యం, త్రాగునీరు, ఆహార నాణ్యతపై కఠిన పర్యవేక్షణ.**

**జీరో వేస్ట్ లక్ష్యంతో హాస్టళ్లలో వ్యర్థాల నిర్వహణ బలోపేతం.**

**సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.**

**హాస్టళ్లలో మెనూ అమలు, వసతులపై నిరంతర తనిఖీలు అవసరం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల పనితీరును మరింత మెరుగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ శాఖ పనితీరు తగిన స్థాయిలో ఉన్నప్పటికీ, బీసీ వెల్ఫేర్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో మెనూ వివరాలతో పెద్ద హోర్డింగ్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్షేమ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, హాస్టళ్లలో నివసిస్తున్న పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి, మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార నాణ్యత, వార్డెన్ల పనితీరు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించిన సమీక్షలో కొన్ని హాస్టళ్లు అత్యల్ప సానుకూలత సాధించగా, మరికొన్ని హాస్టళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వెల్లడైందన్నారు. మంచి పనితీరు కనబరిచిన హాస్టళ్లను అభినందిస్తూ, తక్కువ పనితీరు కనబరిచిన హాస్టళ్ల వార్డెన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" లక్ష్యంతో ప్రతి హాస్టల్ మరియు ప్రభుత్వ సంస్థలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ, చెత్త వర్గీకరణ కోసం గ్రీన్, బ్లూ, రెడ్ బిన్‌ల ఏర్పాటు, పొడి చెత్త ద్వారా ఆదాయం సాధించడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. హాస్టల్ ప్రాంగణాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, త్రాగునీరు, పారిశుధ్యం, ఆహార నాణ్యత, వార్డెన్ అందుబాటు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు





**మంత్రి ఫరూక్ కేక్ కట్ చేసి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.**

**అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకం: మంత్రి ఫరూక్.**

**అమరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన ఐఎంఏ వైద్యులు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా శుక్రవారం నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఐఎంఏ వైద్యులు మంత్రి ఫరూక్ ను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ఐఎంఏ వైద్యులు అమరావతి రాజధాని విషయంలో మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, బిజెపి నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక రోజుగా కలకాలం నిలిచిపోతుందని, ఆ దిశలో కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు,పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, పార్లమెంటులో మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలన్నిటికీ వైద్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, డాక్టర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏసు స్మరణే గుడ్‌ఫ్రైడే -శుభ శుక్రవారం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3 :**





శుభ శుక్రవారం అనేది యేసుక్రీస్తు సిలువ వేయబడిన మరియు మరణించిన రోజున స్మరించుకునే పవిత్రమైన దినం. ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే ఈ శుక్రవారం లో ప్రార్థనలను ఉపవాసాలను పాటిస్తారు. ఇది పాపాల నుండి విముక్తి కలిగించే రోజుగా పరిగణించబడుతుంది. ఏసుక్రీస్తు మానవాళి కోసం తన ప్రాణాలను శిలువపై అర్పించిన రోజు. ఈరోజు బాధను సూచించినప్పటికీ యేసు త్యాగం ద్వారా వచ్చిన రక్షణను గుర్తు చేసుకుంటారు. పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలి అంటూ, ఏసుక్రీస్తు జీవించిన రోజులలో బోధనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు ఆరాధన యొక్క ప్రాముఖ్యత, క్రైస్తవ సోదరుల విశ్వాసంలో అత్యంత కీలకమైనది. దేవుని మహిమ పరచడం ఆరాధనతో సంబంధాన్ని పెంచుకోవడం ఆరాధన యొక్క ముఖ్య ఉద్దేశం. ఆరాధన అంటే కేవలం పాటలు పాడటమే కాదు, ఆత్మతో, సత్యముతో దేవుని ఆరాధించడం ముఖ్యం. ఆరాధన అనేది దయనిందిన జీవితంలో దేవునికి పూర్తి విధేయత చూపడం ద్వారా వ్యక్తం అవుతుంది. ఈ కోవలోనే బండి ఆత్మకూరు మండలంలోని లింగాపురం, పార్నపల్లె, ఏ కోడూరు, సంత జుటూరు, నారాయణపురం కడమల కాలువ, బండి ఆత్మకూరు గ్రామాలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలలో ఆరాధన కార్యక్రమాలను నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు బోధనలను, గుడ్ ఫ్రైడే యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు.

# నంద్యాల జిల్లాలో పలు పోలీసు స్టేషన్ ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్







**15 లక్షల విలువచేసే బంగారు వెండి నాగాలతో పాటు నగదు స్వాదినం.**

**నంద్యాల జిల్లా సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

అన్ని అలా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ముద్దాయిల వివరాలు వెల్లడించారు. షేక్ బాబావలి, తండ్రి షేక్ కరీముల్లా, వయస్సు 25 సం లు, వైయస్సార్ నగర్, ఇంటి నెంబర్ 25-450-2దీ-109, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా అని తెలిపారు. రికవరీ చేసిన సొత్తు వివరాలు. 98 గ్రాముల బంగారు నగలను, 400 గ్రాముల వెండి వస్తువులను మరియు 54,500/-నగదు, మొత్తం విలువ సుమారు 15 లక్షలు స్వాదినం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 2025 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలలో అనగా నంద్యాల తాలూకా ,బండిఆత్మకూరు,రేవనూరు,సంజామల,గడివేముల,బేతంచర్ల,అవుకు మొదలగు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలకు పాల్పడుతూన్న నేరస్తుల గురుంచి నిఘా ఉంచాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ఆద్వర్యంలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య , సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్ నిఘా ఉంచడం జరిగింది. ఈ దినం అనగా 03.04.2026 వ తేదీ వె నందమూరి నగర్ రోడ్, నాగులకట్ట దగ్గర వున్న టి జంక్షను వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నంబర్ ప్లేట్ లేని పల్సర్ మోటార్ సైకల్ వస్తు పోలీసు వారిని చూసి మోటార్ సైకల్ ను తిప్పుకొని పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించడం జరిగిందని తెలిపారు. ఇతడు జల్సాలకు అలవాటుపడి పలు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతు ఉండేవాడు అని అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషిశీచిన నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య , సి సి ఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్ ,నంద్యాల తాలూకా పి ఎస్ సిబ్బంది, పిసికేస్తూ బి.రవికుమార్, ఎం.గంగాధర్ మరియు సి సి ఎస్ సిబ్బంది హెచ్ సి ఎస్, ఇబ్రహీం, పి సి ఎస్ మలిక్ బాష, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, గంగారం మరియు కృష్ణమ నాయుడు లను ప్రత్యేకముగా అభినందించడమైనది.

# నంద్యాల నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశం





**దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి.**

**ముగియనున్న స్థానిక సంస్థల పదవీకాలం .**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల ఆత్మీయ కలయిక ప్రాధాన్యతను సంతరించుకున్నది. నంద్యాల నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం రేపటితో ముగియనున్న నేపథ్యంలో, నంద్యాల మరియు గోస్పాడు మండలాలకు చెందిన ఎంపీపీలు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు మరియు ఎంపీటీసీలతో ఈరోజు నగరంలోని స్థానిక అన్నపూర్ణ హోటల్ నందు భారీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మరియు మాజీ రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. వైసీపే నాయకత్వంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ అత్యధిక మెజారిటీతో మళ్ళీ అధికారాన్ని చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి,ఎంపీపీలు: శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు: రామసుబ్బారెడ్డి. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు: పురుషోత్తం రెడ్డి, మహేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్,వైసీపీ జిల్లా కార్యదర్శి శివనాగిరెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు: బసవేశ్వరరెడ్డి, వైసీపీ నేత: ప్రహ్లాదరెడ్డి, సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# నారీ శక్తి సొసైటీ మహిళా సభ్యులు ఆర్థికంగా ఎదగాలి

**నంద్యాల జిల్లా నాబార్డ్ వారి ఆధ్వర్యంలో అవగాహన...**

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**





నంద్యాల జిల్లా గడివేముల మండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో నంద్యాల జిల్లా నాబార్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గడివేముల రైతు ఉత్పత్తిదారుల సంఘం యొక్క సమావేశానికి నాబార్డ్ నంద్యాల జిల్లా అభివృద్ధి అధికారి అయినా కె ఆర్ డి కార్తీక్ గారు హాజరై ఫ్రీూా ఎఫ్ పి ఓ.బోర్డు సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎఫ్ఈఓ పరిధిలో ఇంకా బిజినెస్ కార్యక్రమాలు మెరుగుపడాలని అందుకో సంబంధించిన మార్కెట్ సదుపాయాలను అందిపుచ్చుకోవాలని కోరారు.అలాగే రికార్డుల నిర్వహణ నిబద్దతతో నిర్వహించాలని కోరారు.ఈ సమావేశము నందు గడివేముల మండలం నందు ఉన్న నారీ శక్తి సొసైటీ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఫ్రీూా ఎఫ్ పి ఓ. ద్వారా వ్యాపారం చేసుకొనుటకు మరియు మార్కెట్ సదుపాయాలను పొందుటకు గాను ఫ్రీూా బోర్డు సభ్యుల సమక్షంలో సభ్య త్వం తీసుకోవడం జరిగింది. ఇకపై గడివేముల రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వారా కూడా మీరు తయారుచేసిన ఉత్పత్తులను మీ మీ బ్రాండింగ్ పేరుమీద అమ్ముకోవచ్చని, మీకు మార్కెట్ సదుపాయాలు కూడా కల్పిస్తామని నంద్యాల జిల్లా నాబార్డ్ సంస్థ డిడిఎం. ఖ=ణ కె ఆర్ డి. కార్తీక్ తెలియజేశారు. వీరి వెంట నవ యూత్ అసోసియేషన్ సంస్థ నుండి నరసింహులు, సత్య వర్ధన్ మరియు నారీ శక్తి సొసైటీ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రభావతి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# రాచర్ల వాసి 'సివిల్ జడ్జి'గా ఎంపిక

**పల్లె వెలుగు -ప్యాపిలి**



మండల పరిధిలోని రాచర్ల గ్రామానికి చెందిన తటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ గా ఎంపికయ్యారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో ఆయన ఈ ఘనత సాధించారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం శ్రీపురంలోని ప్రియ సిమెంట్ హైస్కూల్‌లో సాగింది. హైదరాబాద్‌లోని విజేత జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆయన, పంజాబ్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ లా యూనివర్సిటీలో బి.ఏ.ఎల్.ఎల్.బి (ఆనర్స్) పట్టా పొందారు. తల్లిదండ్రులు టి. రామచంద్రారెడ్డి, టి. విజయలక్ష్మిల ప్రోత్సాహంతో పాటు, కర్నూలుకు చెందిన ప్రముఖ న్యాయవాది బి.కంబిరెడ్డి స్ఫూర్తితో తాను ఈ స్థాయికి చేరుకున్నట్లు కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మారుమూల గ్రామం నుంచి పట్టుదలతో చదివి జడ్జిగా ఎంపికైన కిరణ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలతో ముంచెత్తారు. 7:05, 3/4/2026 +91 98490 47260: తాటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి.

# నల్లమల ఘాట్ రోడ్డులో తప్పిన ప్రమాదం




**మహానంది, పల్లె వెలుగు**



నంద్యాల-గిద్దలూరు రహదారిలోని నల్లమల ఘాట్ రోడ్డులో శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. గిద్దలూరు నుంచి నంద్యాలకు వస్తున్న లారీ దిమ్మల వద్ద ప్రహరీ గోడను బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మహానంది రోడ్డు విభాగం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

# ఆదోని జిల్లా సాధనకై 139 వ రోజు రిలే నిరాహార దీక్ష




**ఆదోని (పల్లె వెలుగు):**

స్థానిక బీమా సర్కిల్ నందు ఆదోని జిల్లా సాధనకై 139వ రోజు నిరాహార దీక్షలో కూర్చున్నవారు పెద్దకడుబుర్ వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు ఎం రామకృష్ణ వాల్మీకి, పి కుమార్, అరుణ్ జ్యోతి నగర్ రామకృష్ణ, చిన్న హరివనం సుభాష్ చంద్ర, అనువాలు కాలప్ప, దీక్ష ప్రారంభకులు పి కోదండ కమ్యూనిస్టు పార్టీ, బండారి హనుమంతు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మరియు జేఏసీ నాయకులు, దీక్షను సందర్శించిన వారు దేవిశెట్టి ప్రకాష్ జేఏసీ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉసెనప్ప మాదిగ, మదిరి హరి, ఎంఆర్పిఎస్ మండల నాయకులు పాల్గొన్నారు ముఖ్య నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆదోని జిల్లా చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ప్రతిపక్ష పార్టీలు కూడా తమ అధినేతతో ఆదోని జిల్లా సాధనకై ఖచ్చితమైన హామీని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు జిల్లా కార్యదర్శి, టీఎస్ వీరేష్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారీ గిట్టయ్య, జిల్లా, సాధన జేఏసీ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ పట్టణ ఇన్చార్జ్ గుమ్మల బాలస్వామి, రామలింగ బి.ఎస్.పి, దాసరి గోవింద్, ఎంఎస్పీ నాయకుల శాంతరాజు, ఎమ్మార్పీఎస్ టౌన్ కో కన్వీనర్ జి ఎస్ దత్తు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల ద్రోహి మాజీ ఎంపీ బుట్టా రేణుక



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి చేనేత సామాజిక వర్గాన్ని అడ్డం పెట్టుకుని కుట్ర రాజకీయాలు చేసేందుకు మాజీ ఎంపీ బుట్టారేణుక డ్రామాలు చేస్తున్నారని నందవరం మండల కన్వీనర్ కాసీంవలి అన్నారు. గురువారం నందవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూఎమ్మిగనూరు చేనేతల కో ఆపరేటీవ్ సొసైటీ ని ఆప్కోలో వీలీనం చేస్తున్నారనే ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. మార్కెటింగ్ మర్జర్ చేయడాన్ని వైసీపీ తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. ఎమ్మిగనూరు చేనేత సొసైటీలో వేల మంది సభ్యులు ఉన్న స్థితి నుండి 200 మందికి తగ్గినప్పుడు ఇదే బుట్టారేణుక ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. చేనేత సొసైటీ బాగుకోసం మా నాయకుడు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి క్రుషి చేస్తున్నారని అన్నారు. కేవలం 200 మంది కోసం కాకుండా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న 40 వేల మంది చేనేతల భవిష్యత్తును గురించి ఎమ్మెల్యే బివి ఆలోచిస్తున్నారన్నారు. స్వర్గీయ బివి మోహన్ రెడ్డి హయాం నుండి ఇప్పుడు ఆయన వారసుడు బివి జయనాగేశ్వర రెడ్డి వరకు ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్ గా చేనేతలకు అవకాశం ఇచ్చారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిందే బివి కుటుంబం అన్నారు. చేనేతలను మోసం చేసిన చరిత్ర వైసీపీదేనని ఎద్దేవా చేశారు. కుర్ణి కులస్తులు ఉన్న నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకుని కనీసం పిడికెడు మన్ను కూడా వేయకుండా దత్తత నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని పారిపోయిన చరిత్ర మీది. కూటమి ప్రభుత్వం సంప్రదాయ మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారని తెలిపారు. చేనేతలకు త్రిఫ్ట్ కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచారని చెప్పారు. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్ లోనూ రూ. 5 కోట్ల చొప్పున కేటాయిస్తూ వస్తున్నారని తెలిపారు. ఎన్ని కుట్రలు చేసినా చేనేతల పట్ల బివి కుటుంబానికి ఉన్న అపారమైన అనుబంధాన్ని విడదీయలేరని అన్నారు. తప్పుడు ఆరోపణలతో చేనేతల ద్రోహిగా బుట్టారేణుక చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకుని బుట్టా రేణుక ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేతలకు, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశిక్షణలో నంద్యాల ప్రథమ స్థానం

జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మండల ప్రశిక్షణ కార్యక్రమాల్లో నంద్యాల జిల్లా 36కి 36 మండలాల్లో 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నంబర్ వన్‌గా నిలిచిందని జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సమయపాలనతో ప్రశిక్షణ కార్యక్రమాలు పూర్తి కావడం ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రశిక్షణ కమిటీ, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, వక్తల సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో, క్రమబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా లక్ష్యాన్ని చేరుకున్నామని పేర్కొన్నారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపిన ప్రతి కార్యకర్తకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పార్టీ కార్యక్రమాలను మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మన ఊరుమన జెండా కమిటీ నియామకం



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లాలో "మన ఊరుమన జెండా" కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి కమిటీని నియమించినట్లు జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించేందుకు ఈ కమిటీ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్‌గా పసుపల రవీంద్ర కుమార్ (9701160346) ను నియమించగా, కో-కన్వీనర్‌లుగా పీ. నాగ మోహన్ రెడ్డి (9985415998), ఏ. శంకర్ గౌడ్ (9160429690), బి. శరత్ చంద్ర కుమార్ (9440994545)లను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అభిరుచి మదు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రతి గ్రామంలో జాతీయ పతాకం పట్ల గౌరవం పెంపొందించడం, యువతను జాతీయ భావాలతో ముందుకు తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# పిల్లల్లో పఠనాసక్తిని పెంచడం ఎలా

పల్లె వెలుగు:

ఒక భవనానికి పునాది ఎంతో ముఖ్యమో మనిషి జీవితంలో బాల్యదశ అంత ముఖ్యమైనది .ఈ దశలో నేర్చుకున్న అలవాట్లు విలువల పైననే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో బాల్యదశ కీలకమైంది. వ్యక్తి మెరుగైన జీవితానికి బాల్యమే పునాది. బాల్యాదశలో పిల్లల మెదడు పెరుగుదల అభివృద్ధి ఎక్కువగాజరుగుతుంది .పిల్లలకుక్రమశిక్షణ నిజాయితీ దయ క్షమా గుణం స్వేచ్ఛ సేవాభావం షేరింగ్ కేరింగ్ అలవాట్లు బాల్యదశలోనే కలుగుతాయి. వారి మానసిక వికాసం వ్యక్తిత్వ వికాసం బాల్య దశలోనే మొదలౌతుంది. బాల్యం సంతోషంగా ఆరోగ్యంగా సాగితేనే వ్యక్తి భవిష్యత్తు దేశ భవిష్యత్తు బాగుంటుంది.పుస్తక పఠనంవల్ల బాల్యదశలోనే పిల్లల్లో పరిశీలన పరిశోధన శాస్త్రీయ దృక్పథానికి కావలిసిన బీజాలు పడుతాయిపిల్లల్లో పఠనా సక్తిని పెంచాలి.పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడం అనేది ఒక క్రమ పద్ధతిలో జరగవలసిన ప్రక్రియ.పుస్తక పఠనం వల్ల పిల్లల్లో ప్రశ్నించే తత్వం పెరుగుతుంది .వారు అడిగిన ప్రశ్నలకు ఓపిక సమాధానం చెప్పాలి. సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనమని ప్రోత్సహించాలి .పుస్తక పఠనం వల్ల విశ్లేషణాత్మక ఆలోచనలు పెరుగుతాయి. పుస్తకాలను కథలను మహనీయుల జీవిత చరిత్రలను చదివే అలవాటు పిల్లలకు చేయడం వల్ల వారి ఊహాశక్తి నీ ప్రోత్సహించగలం. డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ వాటితో బొమ్మలు తయారుచేయడం వల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది .శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది.పెద్దలు తల్లితండ్రులు రోల్ మోడల్స్ పెద్దలు తల్లిదండ్రులు పిల్లలకు రోల్ మోడల్ గా ఉండాలి .పిల్లలు పెద్దలను చూసి నేర్చుకుంటారు. పెద్దలు స్వయంగా పుస్తకాలు చదవడం చూసినప్పుడు వారికి కూడా చదవాలని కుతూహలం కలుగుతుంది. బాల్యదశలో ప్రారంభించండి పుస్తక పఠనంపై ఆసక్తిని పిల్లల్లో బాల్యదశలోనే ప్రారంభించాలి. 6 సం"రాల వయసు నుండి పిల్లలకు బొమ్మల పుస్తకాలు మరియు చిన్న కథలు పరిచయం చేయాలి .పడుకునే ముందు కథలు చదివి వినిపించడం వల్ల పుస్తక పఠనం పట్లవారికి ఆసక్తి ఏర్పడుతుంది .పిల్లల వయసు ఆసక్తిని బట్టి పుస్తక పఠనం ఎంపిక చేయాలిలి.పిల్లల వయసు వారి ఆసక్తిని బట్టి ఉత్తమమైన కథ పుస్తకాలు ఎంపిక చేసి చదివించాలి. పిల్లల మనోవికాసానికి ఈ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. జంతువుల కథలు చిన్న పిల్లలకు జంతువులు మాట్లాడే కథలు బాగ నచ్చుతాయి. కథలు చదువుటం ద్వారా జంతువుల గురించిన జ్ఞానాన్ని పొందుతారు .నీతి కథలు పంచతంత్రము వంటి నీతి కథలుపిల్లల్లో నైతిక విలువలు క్రమశిక్షణ ఏర్పాటుకు దోహఫ పడుతాయి. కథల్లో ఉండే సందేశం వారి వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుంది. పుస్తక పఠనం వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు వాటికి పరిష్కార నైపుణ్యాలు కలుగుతాయి.పెద్ద పిల్లలు సాహస యాత్రలు కథలు పెద్ద పిల్లలకు( 08 బి 12 సం"రాల వయసులో వారికి) సాహసయాత్రలు డిటెక్టివ్ కథలు అడ్వెంచర్స్ లాంటి పుస్తకాలు నచ్చుతాయి వాటి పఠపనానికి ప్రాధాన్యత ఇస్తారు. అలాంటి పుస్తకాలు లైబ్రరీలోఅందుబాటులో ఉంచాలి. ఇలాంటి పుస్తకాలు చదవడం వల్ల పిల్లల్లో సమస్యలు గుర్తింపు పరిష్కారం నైపుణ్యాలు పెరుగుతాయి. సైన్స్ ఫిక్షన్ మరియు ఫాంటసీ ఈ రకమైన పుస్తకాల పఠనం పిల్లలో రచన శక్తిసృజననైపుణ్యాన్నిపరిశోధనాత్మకతన ం ఆవిష్కరింపజేస్తాయి. ఆధ్యాత్మిక చరిత్ర పుస్తకాల పఠనం పిల్లలు ఆధ్యాత్మిక చరిత్ర పుస్తకాలు ప్రోత్సహించాలి.
పురాణం జానపద కథలు భారతీయ సామాజిక సంస్కృతిక పరంపరను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతాయి.పురాణాలు రాజుల కథలు జానపదవీరుల కథలు మన సంస్కృతిని చరిత్రను చదవడం వల్ల పిల్లలకు దేశ సంస్కృతి పట్ల పరిచయం ఏర్పడుతుంది . చిన్న పిల్లలు బిబొమ్మల పుస్తకాలులి 02 నుంచి 5 సం"రాల వయసున్న పిల్లలకు రంగురంగుల బొమ్మలున్న పుస్తకాలు నచ్చుతాయి .పుస్తక పఠనం వల్ల పిల్లల్లో పదజాలం పైపట్టు పెరుగుతుంది కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు చధవడం ద్వారా పిల్లలు స్ఫూర్తి పొందుతారు. చరిత్రలో మహాపురుషులు పడ్డకష్టాలు అధిగమించిన తీరు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి మార్గదర్శిగా ఉపయోగపడుతాయి. పిల్లలుబి పుస్తక ఎంపికలో స్వేచ్ఛ పెద్దలు తల్లిదండ్రులు పిల్లలకు నచ్చిన పుస్తకాల ఎంపికలో స్వేచ్ఛనివ్వాలి. వారి ఆసక్తిని బట్టి వారికి నచ్చినవి ఎంచుకోనివ్వండి. పిల్లలకు ఇంట్లో ఒక గదిని రీడింగ్ లైబ్రరీకొరకుకేటాయించండి. లైబరీలో చరిత్ర సామాజిక సాహిత్య ఆధ్యాత్మిక పుస్తకాలు ఉండేట్లు ఏర్పాటు చెయ్యాలి. పిల్లల్లో మానసిక ధైర్య సాహసాలు కలిగించే కథల పుస్తకాలు ఉంచాలి.
సౌకర్యవంతమైన కుర్చీ లేదా క్యూస్షన్లతో ప్రశాంతంగా చదువుకోడానికి ఏర్పాటు చేయండి.పిల్లలతో లైబ్రరీ సందర్శన తల్లితండ్రులు పెద్దలు పిల్లలతో లైబ్రరీ సందర్శనలు క్రమం తప్పకుండా చేయాలి. స్థానిక గ్రంధాలయలకు బాలల గ్రంధాలయాలకు బుక్ షాపులకు పిల్లలను తీసుకెళ్లడం ద్వారా వారు కొత్త పుస్తకాలు చూసి వాటిని చదివేలా ప్రోత్సహించండి.
లిఆటపాటలతో కూడిన పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి.కథలోని పాత్రలను పిల్లలచేత నటింప చేయడం ద్వారా పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి ప్రేరేపించాలి.కథలోని పాత్రలను పిల్లలచేత నటింప చేయడం ద్వారా పుస్తక పఠనంకాంక్షను పిల్లల్లో రగిలించాలి. పఠనంతో భాషా ప్రావీణ్యం పిల్లలకుతెలుగు భాష పై పట్టు కోసం పాతచందమామ పత్రికలు లేదా మనబడి పుస్తకాన్ని చదివించాలి. ఇంట్లో తెలుగు మాట్లాడం తెలుగులో రాయడం తెలుగులో పాటలు పాడడం పిల్లలతో అభ్యాసం చేయించాలి. పిల్లలు తెలుగులో రైమ్స్ చిన్న పిల్లల పాటలు వినడం చేయాలి .డిజిటల్ పరికరాలు పరిమితి డిజిటల్ పరికరాలు వాడకం టీ వీ మొబైల్ వినియోగం తగ్గించాలి .ఆ సమయంలో ఆసక్తికరమైన కథలను పుస్తకాలను పిల్లలకు అందుబాటులోఉంచాలి. పఠనాన్ని ప్రోత్సహించడానికి బహుమతులు ఇవ్వాలి. పిల్లలు పుస్తకం పఠనం పట్ల ఆసక్తిని పెంచడానికి తల్లిదండ్రులు పెద్దలు పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి పుస్తక పఠనా



ప్రక్రియలో వారిని భాగస్వాములను చేయాలి. పుస్తక పఠన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇవ్వాలి. పిల్లలకు ప్రశంసలు చిన్న చిన్న బహుమతులు ఇవ్వడం ద్వారా పుస్తక పఠనాన్ని జీవనశైలిలో భాగం చేయాలి . పుస్తక పఠనాన్ని ఆనందకరమైన ప్రయాణంగా మార్చినప్పుడు పిల్లలు సహజంగానే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటారు. పిల్లలు పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుంటే సృజనాత్మకత పెరుగుతుంది.మనో వికాసం వికాసం ఏర్పడి మేధో వికాసానికి దోహదపడుతుంది. పిల్లలు ఏ రంగం వైపు మొగ్గ చూపుతున్నారో గుర్తించాలి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలి. డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ మట్టితో చేసిన బొమ్మలు పిల్లల్లో సృజనాతకతను పెంచుతాయి .సమాజంలో జరిగే సంఘటనలు జాతీయ సమస్యల పట్ల స్పందించే తత్వాన్నిపిల్లలకు ఉపాధ్యాయులు తల్లితండ్రులు నేర్పాలి. సామాజిక సమస్యలపై వ్యాస రచన వక్తృత్వ పోటీల్లో పిల్లల్ని ప్రోత్సహించి వారిలో నూతన ఆలోచనలను ప్రేరేపించాలి .అధ్యాపకులు ఉపాధ్యాయులు సమిష్టిగా పిల్లల సర్వతోముఖ వికాసానికి సమిష్టిగా కృషి చేస్తేనే విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుంది.(అంతర్జాతీయ బాలల పుస్తక పఠన వారోత్సవాల సందర్భంగా) పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంచడంపై రాసిన వ్యాసంలి)నేదునూరి కనకయ్య 1)అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం 2)తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం 3)మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ ' కరీంనగర్ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ జస్టిస్ కుమారయ్య 1969. 1971) కరీంనగర్.

# ఆదమరిస్తే అంతే..పొంచి ఉన్న ప్రమాదాలు







ఆందోళన చెందుతున్న ప్రయాణికులు

మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని కల్వర్టు వద్ద రక్షణ గోడలు లేక ప్రయాణం ప్రమాదకరంగా మారింది. నంద్యాల – గిద్దలూరు రహదారిలోని మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రహరీ గోడలు కూలిపోయాయి. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రయాణికుల పాలిట మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండటంతో ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి.భారీ ప్రమాదాలు సంభవించకముందే నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి వెంటనే రక్షణ గోడల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి








**మతం మారితే కుల వివక్ష పోతుందా**

**సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి**

**పార్లమెంట్‌లో చట్టసవరణ చేయాలి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3**

పుల్ బెంచ్‌కు కేంద్రమే వెళ్లాలి ఏపీ అసెంబ్లీలో తీర్మానించాలి బీజేపీ, ఆరెస్సెస్ హిందూత్వ చర్యలపై విమర్శలు సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్ దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని సీపీఐ ఎమ్మిగనూరు మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. దళిత క్రైస్తవులను షెడ్యూల్ కులాలుగా పరిగణించబోమంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల సమితి శుక్రవారం హోటల్ రాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించింది. సీపీఐ మండల కార్యదర్శి పి.రాజీవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, వివిధ దళిత, కార్మిక, యువజన, విద్యార్థి, మైనార్టీ, క్రైస్తవ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాల ప్రభావంతోనే ఇటువంటి చర్యలు, తీర్పులు వెలువడుతున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల నుండి న్యాయ వ్యవస్థ వరకు ఆరెస్సెస్ భావజాలం ప్రభావం పెరుగుతోందని, దాని ఫలితంగానే ఈ తరహా తీర్పులు వెలువడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఏపీ అసెంబ్లీలోను తీర్మానించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ పి.రాజీవ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ, సుప్రీంకోర్టు మార్చి 24వ తేదీన క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని తీర్పు వెలువరించిందని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలంటే 1950 ఆర్డర్‌లోని మూడో పేరాగ్రాఫ్‌ను తొలగించాల్సిన అవసరం ఉందని, దీనికి సంబంధించి దాదాపు 15 పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. దేశంలోని దళితులు చారిత్రాత్మకంగా, సామాజికంగా ఆర్థిక వివక్షకు గురవుతున్న విషయం సుప్రీంకోర్టుకు తెలిసిన విషయమేనని అన్నారు. మత మార్పిడి జరిగినప్పటికీ దళితులు అదే విధమైన వివక్ష, అణచివేత, వెనుకబడిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వివరించారు. తాజా సుప్రీంకోర్టు తీర్పు కారణంగా దళిత క్రైస్తవులకు విద్య, ఉపాధి అవకాశాలతో పాటు ముఖ్యంగా రక్షణ కోసం ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రయోజనాలు కూడా వర్తించబోవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తోందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ముందు పునర్విచారణ కోసం పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసిం మాట్లాడుతూ, దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీవ్రంగా కృషి జరిగిందని, అయితే ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రభుత్వం కాలపరిమితి ముగిసిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ పాలకులు కులాలు, మతాల మధ్య విభజనను ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి, వైసీపీ పార్టీలు కూడా ఈ విషయంలో బీజేపీ విధానాలకు సహకరిస్తున్నాయని మండిపడ్డారు. డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం లు మాట్లాడుతూ, పుట్టిన దగ్గర నుండి చనిపోయేంత వరకు కుల వివక్ష కొనసాగుతుందని, మత మార్పిడి ద్వారా అది తొలగిపోదని స్పష్టం చేశారు. మతం మారితే కులం మారుతుందా అని ప్రశ్నిస్తూ, దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులపై వివక్ష తగ్గనప్పుడు వారికి ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా అఖిలపక్ష స్థాయిలో సమావేశాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సామాజికవేత్త ఆల్ఫ్రెడ్ రాజు.సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న. సిపిఐ మీా రాజు.మాట్లాడుతూ, ఎస్సీలు క్రైస్తవ మతం స్వీకరిస్తే రిజర్వేషన్లు కోల్పోతారనే సుప్రీంకోర్టు తీర్పు న్యాయబద్ధంగా లేదన్నారు. మన దేశంలో మత మార్పిడి స్వేచ్ఛ ఉన్నప్పటికీ కుల మార్పు సాధ్యం కాదని స్పష్టం చేశారు. కులం సామాజిక నిర్మాణానికి సంబంధించినదిగా ఉండగా, మతం వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించినదని వివరించారు. ఈ అంశాన్ని రాజ్యాంగ బెంచ్ పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్. భాస్కర్ యాదవ్. మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25లను పరిగణనలోకి తీసుకోకుండా ఈ తీర్పు ఇవ్వడం వల్ల దళితుల హక్కులు దెబ్బతింటాయని పేర్కొన్నారు. మతం మారినా దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితి మారదని, అయితే ఎస్సీ హోదా కోల్పోవడం అన్యాయమని అన్నారు. ఇతర కులాలకు మత మార్పిడి ప్రభావం లేకపోతే ఎస్సీల విషయంలో మాత్రమే ఇలా ఉండడం అసమానతగా ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు 80 లక్షల దళిత క్రైస్తవులు ఉన్న నేపథ్యంలో వారికి న్యాయం జరగకపోతే అది పెద్ద సామాజిక అన్యాయం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యువజన మరియు విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ రెహమాన్ మహేష్ మాట్లాడుతూ, రాజ్యానికి మతం లేదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. తాజా సుప్రీంకోర్టు తీర్పు దళిత క్రైస్తవులకు తీరని నష్టం కలిగిస్తుందని అన్నారు. 2023 మార్చి 24వ తేదీన గత రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై తీర్మానం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా క్రైస్తవులకు కులం లేదనే భావన వ్యక్తమవుతోందని వ్యాఖ్యానించారు. దళిత సంఘాలు మరియు మైనార్టీ సంఘాల నాయకులు ప్రతాప్ గిడ్డయ్య ఖాదర్ బాషా వీాజీ చాంద్బాషా జీ×ఎ. ముల్లా ఇస్మాయిల్ మాట్లాడుతూ, దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి కులం మారుతుందనే భావనపై ఇచ్చిన తీర్పు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం పార్లమెంట్‌లో చట్టసవరణ ద్వారానే సాధ్యమని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మత మార్పిడి నిరోధక చట్టాలు తీసుకువస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కుల, మతోన్మాద చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని కోరారు. ఇప్పటికీ దేశంలో కొన్ని ప్రాంతాల్లో దళితులు ఆలయాల్లోకి ప్రవేశించలేని పరిస్థితి కొనసాగుతోందని, ఈ సమస్యపై న్యాయపరంగాను, చట్టసభల ద్వారానూ పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. ఇదే అంశంపై 2020 నవంబరులో కేరళ ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావేశం మొత్తం దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల సాధన, రాజ్యాంగ పరిరక్షణ అంశాలపై విస్తృత చర్చకు వేదికగా నిలిచింది.

# కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

**కాజీపేట పల్లె వెలుగు ఏప్రిల్ 3**

గౌరవనీయ మంత్రి గారికి, దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ, సౌత్ కోస్ట్ రైల్వే కార్యకలాపాల ప్రారంభం నేపథ్యంలో, తెలంగాణలోని కాజీపేటను ప్రధాన కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మీ ముందుంచుతున్నాను. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి (రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ) గౌరవనీయ మంత్రి గారికి, దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ, సౌత్ కోస్ట్ రైల్వే కార్యకలాపాల ప్రారంభం నేపథ్యంలో, తెలంగాణలోని కాజీపేటను ప్రధాన కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మీ ముందుంచుతున్నాను. ప్రస్తుత పునర్వ్యవస్థీకరణ వల్ల కొన్ని సెక్షన్లు పంపిణీ అయినప్పటికీ, సికింద్రాబాద్ డివిజన్‌పై విపరీతమైన నిర్వహణ భారం పడుతున్నది. తాజా గణాంకాల ప్రకారం, ఈ డివిజన్ ప్రస్తుతం 2755 ట్రాక్ కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నది. వాడిరాయచూర్, విష్ణుపురంబీబీనగర్ డబ్లింగ్ సెక్షన్లు తోడైతే, ఇది దాదాపు 3150 ట్రాక్ కిలోమీటర్లకు చేరుకుంటుంది. భారతీయ రైల్వేల పరిధిలో సమర్థవంతమైన పరిపాలన కోసం ఉండాల్సిన పరిమితి కంటే ఇది చాలా ఎక్కువ. ఉదాహరణకు, సౌత్ కోస్ట్ రైల్వేలోని విజయవాడ, గుంతకల్ డివిజన్‌లు సుమారు 2200 ట్రాక్ కిలోమీటర్లు ఉండగా, గుంటూరు డివిజన్ 900 కిలోమీటర్ల లోపే ఉన్నది. పరిమాణం, సంక్లిష్టత, రద్దీ పరంగా సికింద్రాబాద్ డివిజన్ అసాధారణమైన భారాన్ని మోస్తున్నది. ఈ నేపథ్యంలో, కాజీపేట డివిజన్ ఏర్పాటు అత్యవసరం. ప్రతిపాదిత కాజీపేట డివిజన్ పరిధిలోకి ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లోని కాజీపేట బల్లార్షా, పెద్దపల్లి నిజామాబాద్, కాజీపేట యెర్రుపాలెం, డోర్నకల్ మణుగూరు, సత్తుపల్లి సెక్షన్లతోపాటు మోటమర్రి విష్ణుపురం, కాజీపేట



వంగపల్లి సెక్షన్లను చేర్చాలని కోరుతున్నాను. సుమారు 15002000 ట్రాక్ కిలోమీటర్లతో కూడిన ఈ విభాగం ఒక స్వతంత్ర డివిజన్‌గా ఉండటానికి అన్ని విధాలా అర్హత కలిగి ఉన్నది. అలాగే, కొన్ని మార్పులను కూడా కోరుతున్నాను. పెద్దపల్లినిజామాబాద్ సెన్షన్‌ను హైదరాబాద్ డివిజన్‌కు మార్చే ప్రతిపాదనను ఉపసంహరించుకొని, దాన్ని ప్రతిపాదిత కాజీపేట డివిజన్‌లోని ఉంచాలి.

## శ్రీవారి రథోత్సవం తరించిన భక్తజనం

**సి బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 3**



కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కోన వెంకటేశ్వరుడు స్వామి రథోత్సవం సి బెళగల్ మండలంలోని కృష్ణ దొడ్డి గ్రామం నందు శుక్రవారం ఘనంగా జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వేలాది మంది భక్తులు రావడంతో కృష్ణ దొడ్డి గ్రామం భక్తజన సంద్రంగా మారింది. చుట్టుపక్కల పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు రథోత్సవానికి ముందు ఆలయ పూజారులు గణపతి పూజ పూర్ణహుతి కుంభం అనంతరం శుక్రవారం తెల్లవారుజామున 4:45 నిమిషాల సమయంన భక్త జన సమూహం మధ్య మహారథోత్సవం జరిగింది ఆ తర్వాత అశ్వ గజ వాహనం పారువేట నిర్వహించారు స్థానిక గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సి బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో పోలీస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అజరామం అమరావతి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 3 పల్లె వెలుగు**



ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదం లభించడంతో స్పందించిన ఆళ్లగడ్డ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు భారత మాత తెలుగు తల్లికి అమరావతి అనే మకుటాని ధరింపచేస్తున్నట్లుగా ఓ చిత్రాన్ని చిత్రించారు వేగవంతం కావగలవన్న ఆశాభావాన్ని చిత్రకారుడు విజయ్ వ్యక్తపరిచారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన 'లంక దహనం' వేడుక





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 03**

గజ్జహల్లి గ్రామ పుణ్యక్షేత్రమైన శ్రీ పోతులింగేశ్వర స్వామి వారి వార్షిక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన 'లంక దహనం' వేడుక భక్తజన సందోహం మధ్య అత్యంత కోలాహలంగా జరిగింది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన భారీ బాణాసంచా ప్రదర్శన భక్తులను మంత్రముగ్ధులను చేసింది. లంక దహనం కార్యక్రమం ప్రారంభం కాగానే, ఆకాశం రంగురంగుల బాణాసంచా వెలుగులతో నిండిపోయింది. రకరకాల ఆకారాల్లో, విభిన్న రంగుల్లో పేలుతున్న టపాసుల వెలుగులు రాత్రి వేళ అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాయి. సుమారు గంట పాటు సాగిన ఈ బాణాసంచా ప్రదర్శనను చూసేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.

## భోజనంలో మౌలాలి స్వామి సరిగెత్తు వేడుకలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో శుక్రవారం మౌలాలి స్వామి సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామంలో మౌలాలి స్వామి సరిగెత్తును ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. కుల మతాలకు అతీతంగా గ్రామంలో అందరూ సమైక్యంగా ఈ సరిగెత్తును నిర్వహిస్తూ ఉంటారు. శుక్రవారం నాడు జరిగిన వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మౌలాలి స్వామికి సూచికలు సమర్పించారు. అనంతరం మేళతాళాల మధ్య పీర్లను గ్రామ పురవీధుల గుండా ఊరేగించి గ్రామానికి సమీపంలో ఉన్న కుందు నదిలో ఖననం చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జగన్మోహన్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చేనేతలకు కూటమి ప్రభుత్వం

**ఉపాధి అవకాశాలు**

**విలీనం పేరును వాడుకొని రాజకీయాలు చేస్తున్నారు**

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**





**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 03**

లోక్ సభ లో అమరావతి కి చట్టబద్ధత బిల్లుకు ఆమోదించడం హర్షించదగ్గ విషయమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు అన్నారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలంలో నందవరం గ్రామంలో స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆప్కోలో వైడబ్ల్యూసిఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని, అలాగే వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు అప్పటినుంచి ఇప్పటివరకు అండగా ఉన్నారంటే అది ఒక్క బివి కుటుంబం తప్ప మరెవరు లేరన్నారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ఆప్కో సొసైటీ విలీనం అని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఎక్కడ అనడం గానీ కలపడం గాని మీకు తెలుసా? మీరు రుజువు చేస్తే ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని మీకు సవాల్ విసిరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ధర్మపురం గోపాల్, లచ్చప్ప, తిమ్మరాజు షేక్షావలి చేనేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న నంద్యాల జిల్లా నందు జరిగే బేడ బుడగ జంగం కుల పునరుద్ధరణ సభ

**ముఖ్య అతిథి: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**బేతంచెర్ల ఏప్రిల్ 3 (పల్లె వెలుగు):--**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో "బేడ బుడగ జంగం కుల పునరుద్ధరణ సభ" కు సంబంధించిన కరపత్రాన్ని ఈ రోజు బేడా బుడగ జంగం కాలనీలో రిలీజ్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బేడ బుడగ జంగం ప్రజలందరూ ఐక్యతగా తమ రిజర్వేషన్ హక్కులకు జరుగుతున్న అన్యాయంపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొనుటకు " ఏప్రిల్ 17న చలో నంద్యాల సభకు" కదలి రావాలని యావత్ బేడ బుడగ జంగం ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది.అందుకుగాను బేతంచర్ల మండలం నుంచి బేడ బుడగ జంగం వారు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం వారు టి బాల సుంకన్న, టి శ్రీనివాసులు, బి జమ్మన్న, టి వంశీ,టీ మద్దిలేటి, టి రాజేష్, టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాజులపల్లెలో పవర్ కట్

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 6 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. శనివారం విద్యుత్ సబ్ స్టేషన్లలో విద్యుత్ పనుల మరమ్మత్తుల కారణంగా ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు. రైతులకు రాత్రి 12 గంటలకు త్రీఫేస్ విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే -చరిత్ర, ప్రాముఖ్యత ఇదే







**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోని క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చలలో క్రైస్తవులు ఈ పండుగ జరుపుకోవడానికి ఓ ప్రత్యేకత ఉంది. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ తర్వాత అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన రోజుల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. లోక రక్షకుడిగా భావించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. పాత ఆంగ్లంలో 'గుడ్' అంటే 'పవిత్రమైన' లేదా 'దైవికమైన' అని అర్థం. యేసుక్రీస్తు మరణం ద్వారా మానవాళికి విముక్తి లభించిందని, ఆయన తిరిగి వస్తాడని చాలామంది నమ్ముతారు. అందుకే దీనిని పవిత్రమైన శుక్రవారంగా భావిస్తారు. మొదటి శతాబ్దంలో రోమన్ల పాలనలో ఉన్న యూదయ ప్రాంతంలో ఈ చారిత్రక సంఘటన జరిగింది. బైబిల్ ప్రకారం.. రోమన్ గవర్నర్ పొంతి పిలాతు తీర్పు మేరకు యేసుక్రీస్తును గొల్గొథా కొండపై సిలువ వేశారు. ఆ కాలంలోని క్రైస్తవులు దీనిని పండుగగా కాకుండా, ఉపవాసాలతో దుఃఖించే రోజుగా జరుపుకునేవారు. ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ.. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ రోజును చాలా నిశ్శబ్దంగా, ప్రార్థనలతో గడుపుతారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ భక్తులు కన్నీళ్లతో ప్రార్థిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండటం, ఆర్భాటాలకు దూరంగా ఉండటం ఒక ఆనవాయితీగా వస్తోంది. బినిజానికి గుడ్ ఫ్రైడేతోనే అంతా అయిపోలేదు. ఈ త్యాగం వెనుక మూడు రోజుల తర్వాత ఆదివారం వచ్చే ఈస్టర్ ఉంటుంది. ఇది మరణంపై విజయం సాధించిన రోజుకు సూచనగా నిలుస్తుంది. అందుకే ఈ శుక్రవారం నాటి బాధలో కూడా ఒక ఆశ కనిపిస్తుంది. రోమన్ సామ్రాజ్యం విధించిన మరణ శిక్షను యేసుక్రీస్తు మౌనంగా భరించడం వెనుక ఉన్న కరుణ, సహనం నేటి తరానికి ఆదర్శం కావాలని పెద్దలు చెబుతుంటారు. దేవుని వాక్యం ద్వారా సంఘ కాపరులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు సంఘ పెద్దలు స్త్రీలు యవ్వనస్తులు పాల్గొన్నారు.

# నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ భూములు టిడిపి కార్యాలయానికి కేటాయించడంపై భగ్గుమన్న వైసీపీ

**-అధికార దాహానికి అడ్డూఅదుపు లేదా? టీడీపీ భూదాహంపై వైసీపీ ఫైర్.**

**-రైతుల నోళ్లు కొట్టి పార్టీ ఆఫీసులు కడతారా - వైసీపీ నిలదీత.**

**-భగ్గుమన్న నంద్యాల వైసీపీ: మార్కెట్ యార్డ్ భూముల్లో టీడీపీ ఆఫీసా?**

**మండిపడుతున్న నేతలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాలలో రాజకీయ సెగ రాజుకుంది. రైతుల సంక్షేమం కోసం కేటాయించిన మార్కెట్ యార్డ్ భూములను టీడీపీ కార్యాలయానికి ధారాదత్తం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూదాహానికి తెరలేపిందని వారు విమర్శిస్తున్నారు. నంద్యాల నూనెపల్లెలోని వ్యవసాయ మార్కెట్ యార్డు భూముల కేటాయింపు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల భూమిని టీడీపీ కార్యాలయం కోసం కేటాయించడంపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష టిడిపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. రైతుల కోసం ఉన్న మార్కెట్ యార్డ్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి ఇవ్వడం దారుణమన్నారు. ఎకరాకు కేవలం ఏడాదికి 1,000 రూపాయలకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని 33 ఏళ్ల పాటు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. "నంద్యాలలో టీడీపీ నేతల భూదాహం ఏ స్థాయికి చేరిందంటే.. రైతులకు దక్కాల్సిన మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా వదలడం లేదు అని తెలిపారు. నూనెపల్లె మార్కెట్ యార్డ్ పరిధిలోని 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ ఆఫీసు కోసం కేటాయించడం రైతులను వంచించడమే అన్నారు. ఎకరాకు వెయ్యి రూపాయల లీజు అంటే అది ప్రభుత్వ ఆస్తిని దోచిపెట్టడం కాదా అని సూటిగా ప్రశ్నించారు? దీనిపై మేము న్యాయపోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంపై రైతులు కూడా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి జీవోలు జారీ చేయడంపై వైఎస్సార్సీపీ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కూటమి సర్కార్‌పై శిల్పా ఫైర్ అయ్యారు. నంద్యాల అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శ చేశారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల నష్టపోయేది పేదలేనని ఆయన హెచ్చరించారు. రెండేళ్లు గడిచినా నంద్యాల అభివృద్ధి శూన్యమని, కేవలం సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో తమపై వస్తున్న విమర్శలను శిల్పా రవి రెడ్డి తిప్పికొట్టారు. శిథిలావస్థలో ఉన్న కాంప్లెక్స్ లను నిబంధనల మేరకే లీజుకు తీసుకున్నామని, వాటిని తామే మరమతులు చేసుకున్నామని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సహకార్ బ్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్లు, రైతు సమాఖ్య వంటి సేవా కార్యక్రమాలను ఆపాలని హుకుం జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు నిలిపివేస్తే శిల్పా కుటుంబానికి వచ్చే నష్టం ఏమీ లేదని.. నష్టపోయేది పేద ప్రజలే అని గుర్తుంచుకోవాలన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత కొత్తగా ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదని శిల్పా విమర్శించారు. నేటికీ కలెక్టరేట్ ఆర్ ఏ ఆర్ ఎస్ భవనాల్లోనే కొనసాగుతోందని, వైసీపీ హయాంలో నిర్మించిన భవనాలే నేటికీ దిక్కని గుర్తు చేశారు. నందమూరి నగర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయలేదని, ఉర్దూ కళాశాల, టీటీడీ కళ్యాణ మండపం భవనాలు ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు. బొగ్గులైన్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయడం అన్యాయమన్నారు. ఇక అమరావతి నిర్మాణంపై జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకం కాదని, కేవలం నిర్మాణ ఖర్చుపైనే తమ ప్రశ్న అని స్పష్టం చేశారు. చదరపు అడుగుకు 12 వేల రూపాయల వ్యయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూనే.. వైసీపీ పథకాలకు పేర్లు మార్చి కూటమి ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3**

నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక టీవీఎం చర్చిలో భక్తి భావం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు శిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై యేసుక్రీస్తు త్యాగాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. పాస్టర్ జాన్ మోజేష్ బోధనలు అందిస్తూ ప్రేమ,క్షమ,త్యాగం వంటి విలువలను అనుసరించాలని సందేశం ఇచ్చారు. భక్తులకు శాంతి, సమాధానం కలగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి యేసుక్రీస్తు



త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే మనకు ప్రేమ,త్యాగం,క్షమాపణల విలువలను తెలియజేస్తుందని అన్నారు. సమాజంలో శాంతి,సౌహార్దత నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పరస్పరం సహకారంతో ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. అనంతరం చర్చికి వచ్చిన భక్తులకు రైస్ మిల్ నారాయణరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముగతి భార్గవ్ యాదవ్,కదిరి కోట ఆదెన్న,ఆనంద్ చైతన్య,చర్చి సంఘ పెద్దలు,సభ్యులు,యవనస్తులు,మహిళలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం









**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం.**

**పబ్జిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఆదోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 45 మంది బాధితులకు కలిపి రూ. 18,14,655 ( 18 లక్షలు 14 వేల 655 రూపాయలు) విలువైన చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాల నిమిత్తం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న దానికి ఇది నిదర్శనమని అన్నారు. ఆదోని నియోజవర్గం నుండి మన పెద్దాయన మీనాక్షి నాయుడు సహకారంతో 564 మందికి కాను 2,0378,413 కోట్ల రూపాయలు ఇప్పటిదాకా ఇవ్వడం జరిగింది. ఇక 289 మందికి సీఎం రిలీఫ్ చెక్కులు ఇక వచ్చేవి ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, మండల అధ్యక్షుడు శివప్ప, కర్నూల్ పార్లమెంట్ టిడిపి వైస్ ప్రెసిడెంట్ రంగన్న, 1 వార్డ్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎక్స్ కౌన్సిలర్ అంజి, జయరాం, గిడ్డయ్య, శ్రీరాములు, దిబ్బనకల్ లక్ష్మన్న, విరుపాపురం వీరేష్, వలమన్న, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# విలీనం పేరును వాడుకోని రాజకీయాలు చేస్తున్నారు

**అభివృద్ధిలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులు బీవీ కుటుంబం**

**మాచాని సోమనాథ్ కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారు**

**అన్ని వర్గాల మద్దతుతోనే బివి కుటుంబం 30 ఏళ్ల నుంచి రాజకీయం చేస్తున్నారు**

**టీడీపీ చేనేత నాయకులు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3**

ఆప్కోలో వైడబ్ల్యూసిఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని టీడీపీ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని శివశంకర్, మాచాని మహేష్, దామా నరసింహులు, బండా నర్సప్పలు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఎమ్మిగనూరు చేనేతల సమస్యల గురించి, సొసైటీ గురించి అడిగారని తెలిపారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి మార్కెటింగ్ కొరకు చర్యలు చేపట్టిందన్నారు. వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని చెప్పారు. వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చేనేతలపై గౌరవంతో మున్సిపల్ చైర్మన్ ఇవ్వడంతో ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతుందన్నారు. ఎవరి సొంత ఆస్తులు కాదు ఊరి మంచి శ్రేయస్సు గురించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆలోచిస్తున్నారని, అభివృద్ధిలో ఆయన ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులుగా బీవీ కుటుంబమని వేరే రకంగా ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. ఏ విషయమైనా మొదట చేనేతలను సంప్రదించిన తర్వాతే ముందుకు పోతారని తెలిపారు. జౌళిశాఖకు సొసైటీ అధికారులు 16 అవుట్ లెట్లలో తమ ఉత్పత్తులు సరిపోవడం లేదని వేరే సొసైటీల నుండి కొనుగోలు చేసేందుకు వీలు కల్పించాలని లేఖ రాశారు. ఇతర సొసైటీల నుండి కాకుండా ఆప్కో సంస్థ ద్వారా పరస్పర సహకారంతో వ్యాపారం చేసుకుంటే లాభాలు ఉంటుంద తెలిపారు. ఆప్కో ద్వారా మార్కెటింగ్ మంచిగా ఉంటుందని సర్వసభ్య సమావేశానికి తీసుకొచ్చారు తప్ప ఎవరు కూడా ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. మాచాని సోమనాథ్ చేనేత దూరం అవుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి పార్టీలో ఉన్నామంటూ చెప్పుకునే మీరు అందరి సరిగా ధర్నాకు కూర్చున్నారన్నారు. సోమనాథ కాలక్షేప రాజకీయ మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. సొసైటీలో మీ తండ్రి వచ్చిన తర్వాత



సభ్యుల సంఖ్య తగ్గిందన్నారు. మీ దయ వల్ల బీవీ. మోహన్ రెడ్డి ఎమ్మెల్యే, మంత్రి కాలేదని, ఎమ్మిగనూరులో ఉన్న అన్ని వర్గాల మద్దతుతో 30 ఏళ్ల రాజకీయం చేశారని గుర్తు చేశారు. 1972-74లో మాచాని శివన్న గారు రాయ ఫాబ్రిక్స్ పేరుతో విక్రయ సంఘం ద్వారా అమ్మకాలు జరిపారని, అప్పటిలోనే ఆప్కో చైర్మన్ గా కొనసాగారని గుర్తు చేశారు. పెద్దలు తీసుకున్న చర్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. విలీనం పేరుతో ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు న్యాయం జరగాలంటే ఒక్క టీడీపీ, ఎమ్మెల్యే బీవీతోనే సాధ్యం అవుతుందన్నారు. గతంలో ఎమ్మిగనూరుకు వచ్చిన టెక్స్ టైల్ పార్క్ కడపకు తరలిస్తుంటే మీరు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ చేనేత నాయకులు కామర్తి మహేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బలప్రదర్శనలో సత్తా చాటిన బాహుబలిలు



**135 కేజీల గుండు ఎత్తిన దాసరి సుబ్బు, పింజరి హుస్సేన్**



**హొళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 03**

గజ్జహల్లి గ్రామంలో జరిగిన శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బలప్రదర్శన కార్యక్రమంలో బాహుబలిలు దాసరి సుబ్బు, పింజరి హుస్సేన్ తమ అసాధారణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి 135 కేజీల గుండు ఎత్తి అందరినీ ఆకట్టుకున్నాడు. భారీ బరువులను సులభంగా ఎత్తడం, శరీర ధైర్యాన్ని చాటే విన్యాసాలు చేయడం ద్వారా ప్రేక్షకుల నుంచి ఘనమైన కరతాళధ్వనులు అందుకున్నాడు. యువతలో ఉత్సాహాన్ని నింపేలా దాసరి సుబ్బు, పింజరి హుస్సేన్ చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామస్తులు, ఉత్సవానికి హాజరైన భక్తులు దాసరి సుబ్బు, పింజరి హుస్సేన్ ప్రతిభలను మెచ్చుకుని అభినందనలు తెలిపారు. వీరితోపాటు వడ్డే శేఖర్ యువకుడు 100 కేజీల గుండు ఎత్తాడు. గ్రామ స్థాయిలో ఇలాంటి ప్రతిభావంతులు



వెలుగులోకి రావడం ఆనందకరమని పలువురు పేర్కొన్నారు.

# రాజధానిని మార్చటం ఇక ఎవరి తరం కాదు

**-టిడిపి సీనియర్ నాయకులు -ఏవి సుబ్బారెడ్డి**

**ప్రధాని మోదీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ధన్యవాదాలు**

**టిడిపి సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి**



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 3, పల్లె వెలుగు**

అమరావతి రాజధానిని మార్చటం ఎవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ప్లాజా ఆవరణంలో స్థానిక ప్రముఖ సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ రెడ్డిటీడీపీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవీ సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ గురువారం పార్లమెంటులో బిల్ ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. దాదాపు ఏడు సంవత్సరాలుగా మన రాష్ట్రనికి రాజధాని లేకుండా ఉండటం ఆవేదన కలిగించిందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు చొరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరు మార్చలేని విధంగా పార్లమెంటులో బిల్లును ఆమోదం చేయించడం హర్షణీయం అన్నారు. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీ నాయకులను, జనసేన పార్టీ నాయకులను కలుపుకొని వెళతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలోది నంద్యాల కమ్యూనికేషన్ కేబుల్ ఛానల్ మేనేజర్ ధనుంజయ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, టిడిపి నాయకులు, ఏవీ అభిమానులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు

**ఏటీఎంల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**




అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని , ఏటీఎం కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.

అపరిచిత వ్యక్తులతో ఎటిఎంల వద్ద లావాదేవీలు చేయకూడదన్నారు. అత్యవసరం ఉందని ఎవరైనా మీకు డబ్బులు ఇస్తాం , మాకు ఫోన్ పే లేదా గుగూల్ పే చేయండి. లేదా మేము ఫోన్ పే లేదా గుగూల్ పే చేస్తాం. మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు. ఎక్కడైనా వాళ్ళు దొంగపని చేసి ఉన్నట్లయితే మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడతాయన్నారు. కావున ప్రజలందరూ ఎటిఎంల ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు. అపరిచితులను నమ్మవద్దన్నారు. తెలియని వ్యక్తులకు ఎటిఎం నుండి డబ్బులు డ్రా చేసి ఇవ్వమని అడగవద్దన్నారు. ఎటిఎం కార్డులు మార్చి అపరిచిత వ్యక్తులు డబ్బులు కొట్టేస్తారన్నారు. ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు పని చేయని ఎటిఎం ల వద్ద “అత్యవసరం” ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు. మీ బ్యాంక్ వివరాలు, ఫ్యూలు ఎవరికీ ఇవ్వొద్దు. అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సైబర్ మోసం జరిగితే వెంటనే: 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. లో ఫిర్యాదు నమోదు చేయండి. ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా పురుషోత్తం రెడ్డి

ఆదివారం పురుషోత్తం రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఆదోని (పల్లె వెలుగు):** 05-04-2026 వ తేదీ ఆదివారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు సుప్రీం కోర్టు న్యాయవాది డా. బి పురుషోత్తం రెడ్డి, ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్గా గా ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా రేపు అనగా 04-04-2026 వ తేదీన ఆదోని పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది. కావున కార్యకర్తలు అందరూ దీనిని గమనించగలరు. అలాగే 5 వ తేదీన ఆదివారం ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని తెలియచేస్తునాము. ఈ కార్యక్రమమునకు అందరూ ఆహ్వానితులే.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అక్రమ పార్కింగ్ రహదారి ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్

కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :** శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ వారు సంయుక్తంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కర్నూలు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద వాహనదారులు మరియు పాదచారులకు కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లు, అనధికారిక పార్కింగ్లు మరియు ఇతర అడ్డంకులను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలను అడ్డంగా నిలపకుండా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఏడుగురు నిందితులు అరెస్ట్

**సి.బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 3**




సిబెళగల్ మండలంలోని కె సింగవరం గ్రామానికి చెందిన బోయ మల్లికార్జునను(27) అనే వ్యక్తిని గత నెల మార్చి 28వ తారీకు హత్య చేసిన ఘటన విధితమే ఈ హత్య కేసుకు సంబంధించి ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు గత నెలలో జరిగిన బోయ మల్లికార్జున్ ను హత్య చేసిన నిందితులను కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోడుమూరులోని పత్తికొండ రోడ్ లో గ్రీన్ సిటీలోని ఖాళీ స్థలంలో ఉన్న రేకుల కొట్టం ముందర శుక్రవారం సాయంత్రం 4 గంటలకు, కోడుమూరు సిఐ తబ్రేజ్, బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు అరెస్టు చేసి కర్నూల్ డి.ఎస్.పి బాబు ప్రసాద్ ఆర్డిఓ ఆధ్వర్యంలో జిల్లా మెజిస్ట్రేట్ ముందు శు క్రవారం హాజరు పరిచారు వీరికి జిల్లా మెజిస్ట్రేట్ ఏప్రిల్ 17 వరకు ఏడుగురు నిందితులకు రిమాండ్ విధించినట్లు తెలిపారు నిందితుల నుండి 4 బైకులు 2 వేట కొడవళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్యలో సొట్ట నాగన్న. బోయ పెద్ద సుంకన్న. బోయ సుధాకర్. చిన్న సుంకన్న. బోయ ఈరన్న. బోయ సూరిబాబు. బోయ నారాయణ అనే వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు వేణుగోపాల్ రాజు తెలిపారు ఇదే విధంగా గ్రామాలలో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలీస్ యూనిఫాంలో 'ప్రజా సేవకుడు': మానవత్వానికి నిలువుటద్దం సీఐ మన్సూరుద్దీన్










ఒకవైపు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. మరోవైపు అనాధలకు అండ.. దాహార్తిని తీరుస్తూ.. పక్షులను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న కర్నూలు ట్రాఫిక్ సీఐ

**కర్నూలు బ్యూరో పల్లె వెలుగు ఏప్రిల్ 3**

శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ అంటే కేవలం లాఠీ పట్టుకుని రోడ్ల మీద నిలబడటమే కాదు.. ఆ ఖాకీ చొక్కా వెనుక కరుణతో నిండిన గుండె కూడా ఉందని నిరూపిస్తున్నారు కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ . విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తూ ఆయన జిల్లాలో 'ప్రజా పోలీస్'గా మన్ననలు పొందుతున్నారు. **చలివేంద్రం ప్రారంభం - పక్షులకు ప్రాణాధారం:** వేసవి తాపం మొదలైన నేపథ్యంలో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బాటసారుల కోసం ఏర్పాటు చేసిన 'చలివేంద్రాన్ని' ఎస్డీపీఓ బాబు ప్రసాద్ కలిసి ఆయన ప్రారంభించారు. కేవలం మనుషులకే కాకుండా, మూగజీవాల పట్ల ఉన్న ప్రేమని చాటుకుంటూ స్టేషన్ ఆవరణలో పక్షుల కోసం ప్రత్యేకంగా నీటి తొట్లు , గింజలను ఏర్పాటు చేయడం ఆయన సున్నిత మనస్తత్వానికి నిదర్శనం.
**నిరంతర సేవా ప్రస్థానం:** సీఐ మన్సూరుద్దీన్ సేవా కార్యక్రమాలు కేవలం చలివేంద్రానికే పరిమితం కాలేదు. ఆయన నిత్యం ఏదో ఒక రూపంలో సమాజానికి అండగా నిలుస్తూనే ఉన్నారు:రక్తదానంలో ముందు పీఠీ: ఆపదలో ఉన్న వారికి రక్తం అందక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా, తన సిబ్బందిని కూడా ప్రోత్సహిస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్నారు. అనాధల ఆకలి తీరుస్తూ: అనాథ ఆశ్రమాలకు, నిరుపేదలకు అప్పుడప్పుడు బియ్యం మరియు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. పేద విద్యార్థులకు బాసట: చదువుకోవాలనే ఆసక్తి ఉండి ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది పేద విద్యార్థులకు తన వంతుగా ఫీజులు చెల్లిస్తూ, పుస్తకాలు కొనిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ప్రజల మనిషి: "శాంతిభద్రతల రక్షణ ఎంత ముఖ్యమో.. సామాజిక బాధ్యత కూడా అంతే ముఖ్యం" అని నమ్మే మన్సూరుద్దీన్ , తన జీతంలో కొంత భాగాన్ని పరోపకారానికే ఖర్చు చేయడం విశేషం. ఖాకీ డ్రెస్ వేసుకున్న ఒక అధికారి ఇంతటి సేవా నిరతిని చాటుకోవడం పట్ల నగర ప్రజల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది. అధికారుల ప్రశంసలు: శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎస్డీపీఓ బాబు ప్రసాద్ మాట్లాడుతూ, సీఐ మన్సూరుద్దీన్ విధి నిర్వహణతో పాటు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం పోలీస్ శాఖకే గర్వకారణమని కొనియాడారు. నాగేంద్ర కర్నూలు బ్యూరో 9490974408

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన సర్పంచ్ కు ఘన సన్మానం







**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 03**

గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తన ఐదేళ్ల పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ కి గ్రామస్తులు మరియు వార్డు సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు. స్థానిక శ్రీ పోతులింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సన్మాన సభలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అతిథులు మాట్లాడుతూ, సర్పంచ్ గా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల ఆధునీకరణ మరియు పారిశుద్ధ్య మెరుగుదలకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా వారు తీసుకున్న చర్యలు గ్రామానికి ఎంతో మేలు చేశాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం సర్పంచ్ దంపతులను, సర్పంచ్ తనయుడు ఆరు బొట్ల గిరిమల్ల ను గ్రామస్తులు శాలువాతో కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధిలో వారు చూపిన చొరవకు గుర్తుగా జ్ఞాపికను అందజేశారు. సన్మానం అనంతరం సర్పంచ్ తనయుడు గిరిమల్ల మాట్లాడుతూ.. తన పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు, పంచాయతీ సిబ్బందికి మరియు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా గ్రామం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప సర్పంచ్ దాసరి అశోక్, పూజారి రామలింగ, నాగిరెడ్డి, బిజెపి రామలింగ, డీలర్ బీకే పంపపతి, నాగరాజు స్వామి, రైమాన్, గాదిలింగ, అల్లా బాకాష్, దాసరి రామ, రంగప్ప, సర్పంచ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులు

కౌంటర్లు పెంచాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న డిమాండ్

**కేసముద్రం, ఏప్రిల్ 03 పల్లె వెలుగు**



మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ధన్నసరి సొసైటీ ద్వారా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ఒకే ఒక్క కౌంటర్ ఏర్పాటు చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆరోపించారు. శుక్రవారం కేసముద్రం మార్కెట్ లోని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయానికి రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, కాంటా అయిన తర్వాత వివరాలు నమోదు చేయించడం వంటి అన్ని ప్రక్రియలకు ఒకే కౌంటర్ ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. ఆరుగాలం చేన్లలో కష్టపడి పండించిన పంటను మార్కెట్కు తీసుకువచ్చిన రైతులను ఇక్కడ కూడా ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని విమర్శించారు. అలాగే మొక్కజొన్న కొనుగోళ్లలో ఎకరానికి కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, కనీసం ఎకరానికి 40 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు క్వింటాకు రూ.330 బోనస్ ఇవ్వాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో కనీసం మూడు నుంచి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల రద్దీ తగ్గించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసి సమయాన్ని ఆదా చేయాలని సూచించారు. రైతులు ఎక్కువసేపు నిలబడకుండా టోకెన్ విధానం అమలు చేయాలని తెలిపారు. మార్కెట్ యార్డులో తాగునీరు, నీడ, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైతుల పంటను తక్షణమే తూకం వేసి ఆలస్యం లేకుండా చెల్లింపులు చేయాలన్నారు. అధికారులు రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలూరు ఎమ్మెల్యే సోదరుడు బుసినే మారెప్ప కన్నుమూత:

## పాడె మోసి నివాళులర్పించిన ఎమ్మెల్యే విరుపాక్షి





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 03**

ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సోదరుడు బుసినే మారెప్ప శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారు. చిప్పగిరి మండల కేంద్రంలోని స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఎమ్మెల్యే విరుపాక్షి తన పర్యటనలను రద్దు చేసుకుని చిప్పగిరి చేరుకున్నారు. తమ కుటుంబ సభ్యుడిని కోల్పోవడంతో చిప్పగిరిలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎమ్మెల్యే విరుపాక్షి తన సోదరుడి భౌతిక కాయానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని నింపారు. అంతిమ యాత్రలో ఎమ్మెల్యే విరుపాక్షి , మరో సోదరుడు బుసినే వెంకటేష్ మరియు ఎమ్మెల్యే తనయుడు, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ బుసినే చంద్రశేఖర్ స్వయంగా పాడె మోసి తమ ఆత్మీయుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ అంతిమ సంస్కారాలలో బుసినే కుటుంబ సభ్యులతో పాటు, నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు,



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. మారెప్ప మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా


**-అమర వీరుడికి నివాళులర్పించిన మంత్రి**

**-సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యమని వ్యాఖ్య**

**-ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం**

**సంగారెడ్డి, ఏప్రిల్ 03 పల్లె వెలుగు**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొమురయ్య అందించిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు కూడా కొమురయ్యకు నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా



గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా గొల్ల కురుమ అసోసియేషన్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమర వీరుడికి ఘనంగా నివాళులర్పించారు. కొమురయ్య ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు.

# భూగర్భ పరిశీలనకు ప్రాధాన్యత అవసరం:

## ఎన్. రామ్ చందర్ రావు

**- ఖైరతాబాద్‌లో ఇంజనీర్ల సదస్సులో పాల్గొనడం**

**- సురక్షిత నిర్మాణాలకు జియోటెక్నికల్ అధ్యయనం కీలకం**

**- మున్సిపల్ సంస్థలు అమలు చేయాలని సూచన**

**హైదరాబాద్, ఏప్రిల్ 03 పల్లె వెలుగు**

ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్ ప్రాముఖ్యత" సదస్సులో బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక నిర్మాణ రంగంలో నేల నాణ్యత, భూగర్భ మృత్తిక పరిశీలన అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిర్మాణాల స్థిరత్వం, భద్రతకు ఈ అంశాలు పునాది వంటివని వివరించారు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు అందించాలంటే జియోటెక్నికల్ అధ్యయనాలను తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ఈ శాస్త్రీయ విధానాలు నిర్మాణాల్లో ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణ ప్రణాళిక సంస్థలు ఈ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు. నిర్మాణాల అనుమతుల్లో ఈ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలు, నిర్మాణ సంస్థలు, ప్లానర్లలో సురక్షిత నిర్మాణాలపై అవగాహన పెరగాలని ఆయన ఆకాంక్షించారు. శాస్త్రీయ ప్రమాణాలు పాటించడం ద్వారా నగర అభివృద్ధి మరింత సుస్థిరంగా మారుతుందని తెలిపారు. ఈ సదస్సులో ఇంజనీర్లు, నిపుణులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఆధునిక నిర్మాణ రంగంలో కొత్త సాంకేతికతల వినియోగంపై



చర్చించారు. ఈ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు. నిర్మాణాల అనుమతుల్లో ఈ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలు, నిర్మాణ సంస్థలు, ప్లానర్లలో సురక్షిత నిర్మాణాలపై అవగాహన పెరగాలని ఆయన ఆకాంక్షించారు. శాస్త్రీయ ప్రమాణాలు పాటించడం ద్వారా నగర అభివృద్ధి మరింత సుస్థిరంగా మారుతుందని తెలిపారు. ఈ సదస్సులో ఇంజనీర్లు, నిపుణులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఆధునిక నిర్మాణ రంగంలో కొత్త సాంకేతికతల వినియోగంపై చర్చించారు.

# 'హేట్ స్పీచ్' బిల్లుతో ఒరిగేదేమిటి



గ త సంవత్సరం కర్ణాటక శాసనసభ తొలుత ఇటువంటి బిల్లును ఆమోదించింది. దాదాపు అదే రీతిలో తెలంగాణ బిల్లు కూడా ఉంటుందని తెలుస్తున్నది. దీనిపై రాజకీయ పార్టీలు, మేధావుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ద్వేషపూరిత ప్రసంగం లేదా ద్వేషపూరిత వ్యాఖ్యలు అనే దానిని బిల్లు నిర్వచించింది. విద్వేష ప్రసంగాలు, ద్వేషపూరిత నేరాలు, వ్యక్తులు లేదా సమూహాల మధ్య అశాంతిని రెచ్చగొట్టే ప్రసంగాలు, ముద్రణ లేదా ఆన్‌లైన్ ప్రచురణను అరికట్టే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక డ్రాఫ్ట్ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపింది. ఈ బిల్లు చట్టం రూపంలోకి రావటానికి కొద్దిరోజులు పట్టవచ్చు. గత సంవత్సరం కర్ణాటక శాసనసభ తొలుత ఇటువంటి బిల్లును ఆమోదించింది. దాదాపు అదే రీతిలో తెలంగాణ బిల్లు కూడా ఉంటుందని తెలుస్తున్నది. దీనిపై రాజకీయ పార్టీలు, మేధావుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ద్వేషపూరిత ప్రసంగం లేదా ద్వేషపూరిత వ్యాఖ్యలు అనే దానిని బిల్లు నిర్వచించింది. ఈ చట్టం భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తుందని ప్రభుత్వ వ్యతిరేక వర్గాలు, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారి దృఢ అభిప్రాయం. ఇంటర్నెట్‌లో కార్చిచ్చులా ఎవరికి తోచిన విధంగా వారు విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడాన్ని అరికట్టడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని పాలకులను సమర్థించేవారి అభిప్రాయం. విద్వేషపూరిత ప్రసంగం లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు అనే దానికి బిల్లులో సరియైన నిర్వచనం లేదు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన చట్టసభ సభ్యుల ఏకాభిప్రాయం, న్యాయకోవిదుల అభిప్రాయం కోరకుండానే కక్షసాధింపు చర్యల కోసం, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారిని కట్టడి చేయడం కోసం సర్కార్ ఏకపక్షంగా బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపిందని వ్యతిరేక వర్గాల వాదన. కర్ణాటక రాష్ట్ర బిల్లులో ఒక క్లాజు ప్రకారం, ఏదైనా పుస్తకం, కరపత్రం, ఎలక్ట్రానిక్ రూపంలోని మెటీరియల్ ప్రచురితమై, అది ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సమర్థనీయమని నిరూపణ అయితే లేదా మతపరమైన ప్రయోజనాలకోసం వినియోగిస్తున్నారని రుజువైతే, అటువంటి ప్రచురణ ఈ చట్టం పరిధిలోకి రాదు. కులాలు, మతాలు, మత గ్రంథాలను తీవ్రంగా విద్వేషిస్తూ గతంలో కొంతమంది బాహాటంగా పుస్తకాలను ప్రచురించటమే కాకుండా, సమావేశాల్లో వాటిపై చర్చలు నిర్వహించారు. అటువంటివారు ఈ చట్టం పరిధిలోకి వస్తారా లేదా అనేది తెలియాల్సి ఉన్నది. ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటికిప్పుడు విద్వేష పూరిత ప్రసంగాలు, వ్యాఖ్యలు మానుకుంటారని అనుకోలేం. ముఖ్యంగా అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల నోటి నుంచి చట్టసభలు, బహిరంగ సభల్లో కులాలు, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు వింటున్నాం. బహిరంగంగా విద్వేషాలు రెచ్చగొడితే ప్రతి ఒక్కరూ ఈ చట్టం కింద శిక్షార్హులే. కానీ చట్టసభల్లో రెచ్చగొట్టే విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే సభ్యులపై ఎవరు చర్యలు తీసుకోవాలి? ఎక్కువలో ఎక్కువగా సభాపతి అటువంటి వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తారేమో. కానీ అప్పటికే ప్రజల్లోకి చేరుకున్న ఆ వ్యాఖ్యల ప్రభావం మాసిపోదు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని ఇటువంటి చట్టం మొదటగా కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టగా, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం శాసనసభ ఆమోదానికి పెట్టబోతున్నది. ఈ చట్టంలోని నేరాలు ఇంతకుముందే భారతీయ శిక్షాస్మృతిలో సెక్షన్లు 295, 296, 298, 505గా, భారతీయ న్యాయ సంహితలో సెక్షన్లు 298, 299, 301, 353గా గుర్తింపు పొందాయి. మనమంతా గమనించే మోటారు వాహనాల చట్టం ఏ మాత్రం అమలవుతున్నది? రోజులో కొన్ని వేలాది మంది హెల్మెట్లు లేకుండా, లైసెన్సు లేకుండా, రాంగ్ రూట్లలో తిరుగుతున్నా, అక్రమ పార్కింగులు చేస్తున్నా శిక్ష పడేది కేవలం వందల్లో ఉంటాయి. దేనికైనా ప్రభుత్వానికి ఒక నిబద్ధత ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చే సరికొత్త చట్టం ప్రస్తుతానికి ఉన్న చట్టాలను మించి ప్రత్యేకత ఉంటుందని భావించలేం.

# పెద్ద వాగులో ఇసుక బకాసురులు

**ఊట్కూర్, మార్చి 30 : పల్లె వెలుగు**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో కొందరు వ్యాపారులు అడ్డదారిలో ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. తెలంగాణ, కర్ణాటక సరిహద్దు శివారులో ప్రవహిస్తున్న పెద్దవాగు నుంచి రాత్రి పగలూ తేడా లేకుండా దర్జాగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తెలంగాణ, కర్ణాటక సరిహద్దు శివారులో ప్రవహిస్తున్న పెద్దవాగు నుంచి రాత్రి పగలూ తేడా లేకుండా దర్జాగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వ్యాపారులు ట్రాక్టర్ యజమానులతో కుమ్మక్కై సరిహద్దు పొలాల్లో ఇసుకను డంప్ చేయించి వారి వద్ద కొనుగోలు చేసిన ఇసుకను టిప్పర్‌ల ద్వారా నారాయణపేట జిల్లాకేంద్రంతో పాటు మక్తల్ నియోజకవర్గంలోని పరిసర గ్రామాలకు తరలించి రెట్టింపు ధరలకు అమ్ముకుంటున్నారు. ఊట్కూర్, అమీన్‌పూర్, తిప్రాస్‌పల్లి, సంస్థాపూర్, నాగిరెడ్డిపల్లి, కొల్లూరు శివారు గ్రామాల పెద్దవాగు నుంచి అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. గ్రామాల్లోని వ్యాపారుల వద్ద ట్రాక్టర్ ఇసుక ధర రూ. 2000 నుంచి రూ. 2500 కొనుగోలు చేసి ఇసుకను టిప్పర్‌లతో పట్టణాలకు తరలిస్తున్నారు. మరో పక్క ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు ఇసుక రవాణా సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ ఇసుక మాఫియా అడ్డదారిలో తరలించిన ఇసుకను టిప్పర్ ధర రూ. 20వేల నుంచి రూ. 22వేలు తక్కు వ ధరకు విక్రయించడంతో నిర్మాణదారులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపేడుతున్నారు.

# సీఎం ఇలాకాలో కాంగ్రెస్ దుర్మార్గం



**కోస్గి, ఏప్రిల్ 3 పల్లె వెలుగు**

ఓ మాజీ సర్పంచ్, అతని తండ్రి మరికొందరితో కలిసి బీఆర్ఎస్ వార్డు సభ్యుడితోపాటు అతడి సోదరుడిపై దాడికి పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లా కోస్గి మండలం సర్జఖాన్‌పేటలో గురువారం చోటుచేసుకున్నది. ప్రత్యక్ష సాక్షులు, బాధితుల వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ వార్డు మెంబర్ చాకలి నరేశ్ ఇంటికి వెళ్తున్న క్రమంలో మాజీ సర్పంచ్ తండ్రి తారస పడగా, చూడకుండా వెళ్లిపోయాడు. బీఆర్ఎస్ వార్డు మెంబర్‌పై దాడి రాళ్లు, కర్రలతో వెంబడించి దౌర్జన్యం. నారాయణపేట జిల్లాలో ఘటన. ఓ మాజీ సర్పంచ్, అతని తండ్రి మరికొందరితో కలిసి బీఆర్ఎస్ వార్డు సభ్యుడితోపాటు అతడి సోదరుడిపై దాడికి పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లా కోస్గి మండలం సర్జఖాన్‌పేటలో గురువారం చోటుచేసుకున్నది. ప్రత్యక్ష సాక్షులు, బాధితుల వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ వార్డు మెంబర్ చాకలి నరేశ్ ఇంటికి వెళ్తున్న క్రమంలో మాజీ సర్పంచ్ తండ్రి తారస పడగా, చూడకుండా వెళ్లిపోయాడు. దీంతో సదరు వ్యక్తి అనుసరిస్తూ రహదారిపై అడ్డగించి దాడికి దిగారు. గొడవ విషయమై వా ర్డు మెంబర్ సోదరుడు ఆంజనేయులు అక్కడికి వెళ్లి ఆపడానికి యత్నించగా అతడిని కూడా కులం పేరుతో దూషిస్తూ రోడ్డుపై ఉరికిస్తూ చెప్పులతో కొడుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శించారు. వార్డు మెంబర్ నరేశ్ ప్రాణ భయంతో అక్కడి నుంచి పారిపోగా అతడి సోదరుడిపై పిడిగుద్దులు కురిపించారు. దీంతో బాధితులిద్దరూ కోస్గి పోలీసులను ఆశ్రయించారు. ఈ దాడిని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విజయ డెయిరీ దివాళి దిశగా


**వనపర్తి, ఏప్రిల్ 1 పల్లె వెలుగు**



వనపర్తి విజయ పాలశీతలికరణ కేంద్రం నాడు ఉమ్మడి జిల్లాలోనే ఓ వెలుగు వెలిగింది. విజయ పాల పాకెట్లను సహితం ఈ కేంద్రం నుంచే ఉమ్మడి జిల్లా కేంద్రానికి పంపిణీ చేసిన చరిత్ర ఉంది. అయితే మధ్యలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఈ విజయ డెయిరీని నిలబెట్టేందుకు గత ప్రభుత్వహయాంలో అనేక ప్రోత్సాహకాలను అందించింది. వెయ్యి లీటర్లకు తగ్గిన పాలసేకరణ రైతులకు సకాలంలో అందని బిల్లులు నాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే టాప్ మేనేజర్, డీడీలు ఒకేచోట విధులు కొరవడిన అధికారుల పర్యవేక్షణ కాంట్రాక్ట్ సిబ్బందితోనే నడుస్తున్న కేంద్రం వనపర్తి విజయ పాలశీతలికరణ కేంద్రం నాడు ఉమ్మడి జిల్లాలోనే ఓ వెలుగు వెలిగింది. విజయ పాల పాకెట్లను సహితం ఈ కేంద్రం నుంచే ఉమ్మడి జిల్లా కేంద్రానికి పంపిణీ చేసిన చరిత్ర ఉంది. అయితే మధ్యలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఈ విజయ డెయిరీని నిలబెట్టేందుకు గత ప్రభుత్వహయాంలో అనేక ప్రోత్సాహకాలను అందించింది. రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం విజయ డెయిరీని పట్టించుకోకపోవడంతో పాల సేకరణ అమాంతం పడిపోయింది. కలెక్టరేట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వనపర్తి విజయ పాలశీతలీకరణ కేంద్రం దివాళా దిశగా అడుగులు వేస్తున్నది. వనపర్తి పాలశీలీకరణ కేంద్రానికి ప్రత్యేకత ఉంది. ఉమ్మడి జిల్లాలోనే గతంలో అత్యధిక పాలసేకరణ చేసి అరుదైన రికార్డును సాధించింది. ప్రతిరోజూ పదివేల లీటర్ల పాలసేకరణ, ప్రతి నెలా క్రమం తప్పకుండా రైతులతో సమావేశాలు, నిత్యం సమీక్షలతో కళకళలాడిన ఈ విజయ డెయిరీ నేడు దివాళా దిశగా అడుగులు వేస్తున్నది. 1985లో ఏర్పాటైన ఈకేంద్రం 35ఏండ్లపాటు రైతులకు బాసటగా నిలిచింది. అనేక ఒడిదుడుకులు వచ్చినప్పటికీ వాటిని అధిగమిస్తూ పాలసేకరణలో ముందుండేది. రైతులకు బ్యాంకు రుణాలు, పశుగ్రాసాలు, క్యాల్షి యం, దాణాలు తదితర వాటితో విరివిగా ప్రోత్సహించడంతో రైతులు కూడా పాడి రంగానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చారు.

# కార్యకర్తలను కాపాడుకుంటాం

**అచ్చంపేట, ఏప్రిల్ 1: పల్లె వెలుగు**



మాజీ ఎమ్మెల్యే మర్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ బీఆర్ఎస్‌లో చేరిన 50మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వచ్చే రెండేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖా యమైపోయిందని, కార్యకర్తలను కాపాడుకునేందుకు దేనికైనా సిద్ధంగా ఉన్నామని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.(బుధవారం అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మర్రి, ఆర్ఎస్పీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోకల మనోహర్, అమీనోద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పర్వతాలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, నర్సింహాగౌడ్, శ్రీకాంత్ భీమా, శ్రీనివాస్ యాదవ్, నర్సయ్యయాదవ్, బండపల్లి వెంకటయ్య, రమేశ్‌రావు, వంశీ, బొడ్కనాయక్, నరేందర్‌రావు, శ్రీపతి రావు హాజీపూర్ గ్రామస్తులు విషువర్ధన్‌రెడ్డి, నిరంజన్, చంద్రయ్య, జగన్ పాల్గొన్నారు.

# మేల్కొందాం.. ప్రశ్నిద్దాం.. పోరాడుదాం

**హైదరాబాద్, ఏప్రిల్ 03 పల్లె వెలుగు**

ప్రజలను వంచించి, అధికారాన్ని చేతబట్టి, రాష్ట్ర సంపదను లూటీ చేస్తున్న మోసగాళ్లు అజ్ఞానంతో వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందంటూ కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. రెండున్నరేండ్ల కింద ఇదే తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదోవపట్టించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సాధించిన పురోగతి కండ్ల ముందు కనిపిస్తున్నా.. కుట్రపూరితంగా, రాజకీయ స్వార్థంతో కాంగ్రెస్, బీజేపీ నేతలు కట్టగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. పార్లమెంటులో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అడ్డగోలుగా మాట్లాడారు. ఇదంతా చూస్తుంటే తెలంగాణ రైతు బిడ్డల రక్తం మరుగుతున్నది. అరవై ఏండ్లపాటు తెలంగాణను నిర్లక్ష్యం చేసిన పార్టీల నేతలు, బాగు చేసినోళ్లను చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారు. శత్రువు కుట్రకు కొందరు తెలంగాణకు చెందిన ఇంటి దొంగలే ఆజ్యం పోస్తున్న వైనం అర్థం చేసుకోవాలి?తెలంగాణ పర్యాటకం ప్రజలను వంచించి, అధికారాన్ని చేతబట్టి, రాష్ట్ర సంపదను లూటీ చేస్తున్న మోసగాళ్లు అజ్ఞానంతో వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందంటూ కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. రెండున్నరేండ్ల కింద ఇదే తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదోవపట్టించారు. రెండు పార్టీల లోపాయికారి ఒప్పందంలో కాంగ్రెస్ గద్దెనెక్కింది. బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు కూలిపోయిందనే ప్రచారం చేశాయి తెలంగాణ వ్యతిరేకశక్తులు. తెలంగాణ వాటర్ హబ్‌గా మారడం, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఘనంగా పుంజుకోవడం వెనుక కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నది. తెలంగాణ పల్లెలు నేడు ప్రగతి కేంద్రాలుగా పురోగతి సాధించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కారణం. రాష్ట్ర తలసరి ఆదాయం, స్టేట్ ఓన్ రెవెన్యూ పెరగడంలో కాళేశ్వరం ప్రాజెక్టు అందించిన ఫలాలు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్ర అభివృద్ధికి రైతు ప్రగతి కారణమైతే, రైతు ప్రగతికి కాళేశ్వరం కారణం. ఈ వాస్తవాన్ని కొందరు వక్రీకరిస్తుంటే కొందరు ఎందుకు స్పందించడంలేదు? ఇవాళ గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్, బీజేపీ నేతలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి కేసీఆర్ పాలనను బద్నాం చేస్తుంటే.. కొందరికి చీమ కుట్టినైట్టైనా ఎందుకు అనిపించడం లేదు? కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారానికి ఇప్పటికే మోసపోయిన సంగతైతే అర్థం కావాలి కదా! మరెందుకు నోర్లు మూతపడుతున్నాయి? పౌర సమాజం స్పృహ కోల్పోయి, నోరు మూసుకొని ఉంటే ఎవరికి నష్టం? ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను నిలువరించడం ప్రతి ఒక్కరి బాధ్యత కదా! సంస్థలు, సంఘాలు, వ్యక్తులు, మేధావులుగా ఎవరికి వారుగా అన్యాయాలు, అప్రజాస్వామిక విధానాలు, పాలకుల దోపిడీపై పోరాడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బాధితులు పోరాడుతున్నారు.. సత్ఫలితాలు సాధిస్తున్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు రైతులు, రైతు బిడ్డలు, తెలంగాణవాదులు ఐక్యంగా గళమెత్తాలి. కేసీఆర్‌కు వంకలు పెట్టుకుంటూ పబ్బం గడుపుతున్న కొందరు మేధావులు ఇప్పటికైనా సోయి తెచ్చుకోవాలి. మేడిగడ్డలో రెండు పిల్లర్లు బాగుచేయదానికి మేస్త్రీలు దొరకట్లేదా? సిమెంట్ దొరుకుతలేదా? అని కొందరు రైతులు నిలదీస్తున్న వీడియోలు సోషల్‌మీడియాలో కనిపిస్తున్నాయి. సామాన్య రైతులకు వచ్చిన సందేహం మేధావులు అని చెప్పుకొనే వాళ్లకు ఎందుకు రావడంలేదో! తెచ్చుకున్న తెలంగాణను నిలబెట్టుకోవడంలో కూడా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. ఇది ఆలోచించాల్సిన అవసరమున్నది. తెలంగాణ సమాజం అట్లా ఘాటుగా స్పందిస్తేనే కాంగ్రెస్ పాలకులు దుష్ప్రచారం చేసి తప్పించుకోలేరు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు అడ్డగోలుగా నోరు పారేసుకోలేరు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడుతారుడ ఈ విషయం కొందరు ఎందుకు అర్థం చేసుకోవడంలేదు? అడ్డగోలుగా జరుగుతున్న దుష్ప్రచారంపై మౌనంగా ఉంటే, అది అంగీకారంలా భావిస్తారు. మరింత రెచ్చిపోయి విమర్శిస్తారు.. విమర్శిస్తున్నారు. అసలు కుట్రకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఆఖరికి కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం పేరుతో పక్క రాష్ట్రాలకు నీళ్లను తరలించుకొనిపోవడమే అసలు కుట్ర. అసలు సంగతి ఇదే. ఇప్పటికే ఆ దిశగా చంద్రబాబునాయుడు, మోదీ ప్రభుత్వం కలిసి కుట్రలు పన్నుతున్న విషయం మనకు అర్థం కావాలి కదా? ఒకపక్క గోదావరి మీద కాళేశ్వరం కూలిపోయిందని, మరోపక్క కృష్ణా నుంచి మనకు నీటి వాటా లేదని, ఇట్లా అనేక వంకలు పెట్టి మన నీళ్లను శాశ్వతంగా తరలించుకుపోయే కుట్రను ఇంకా పసిగట్టకపోతే మనల్ని ఎవరు క్షమిస్తారు? కంచే చేను మేసినట్టు, రక్షకుడే భక్షకుడిగా మారినట్టుగా నదీ జలాల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఉన్నది. ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఆంధ్రా, ఉత్తరాది వాళ్లు పబ్బం గడుపుకొనే పెను ప్రమాదం ముంచుకొస్తున్నది. ఇంక తెలంగాణ సమాజానికి ఎవరు చైతన్యాన్ని నింపాలి?తెలంగాణ పర్యాటకం తెలంగాణ ద్రోహులు ఇంతటి కుట్రలు చేస్తుంటే అడ్డుకోలేమా? అంత వెనుకబడి ఉన్నామా? మనకు మనమే అర్థం కాకుండా పోతున్నామని అర్థమా? ఎట్లా అర్థం చేసుకోవాలి? ఇకనైనా మనకంటూ సొంత ఆలోచనలు ఉండవా? ఏది వాస్తవం, ఎవరు మన కోసం పని చేస్తున్నారు? అనే అవగాహన ఉండాలి. ఓటును సరిగ్గా వినియోగించుకోకుంటే అది ఎంత ప్రమాదకరమైనదో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్‌ను తెచ్చి నెత్తిన పెట్టుకున్నప్పటి నుంచి ఇప్పుడు జరుగుతున్న పరిణామాల వరకు అన్నీ అర్థం చేసుకోవాలి. అంత అర్థం కాకపోవడానికి, అత్యాశకు పోయి, మన నెత్తిన మనమే చేయి పెట్టుకునేందుకు మనమేమైనా భస్మాసురులమా? ఇప్పటికైనా మేలుకోకపోతే మళ్ల 50 ఏండ్ల కిందటి పరిస్థితి లెక్క పల్లెలు నీటికి కరువై సాగు భూములు మళ్ల ఎండిపోతే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం కూలిపోయి, అన్ని రంగాలు కుదేలైపోయి.. యుద్ధానంతర పరిస్థితిని తెలంగాణ ఎదుర్కోవాల్సి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త. మేడిగడ్డలో రెండు పిల్లర్లు బాగుచేయదానికి మేస్త్రీలు దొరకట్లేదా? సిమెంట్ దొరుకుతలేదా? అని కొందరు రైతులు నిలదీస్తున్న వీడియోలు సోషల్‌మీడియాలో కనిపిస్తున్నాయి. సామాన్య రైతులకు వచ్చిన సందేహం మేధావులు



అని చెప్పుకొనే వాళ్లకు ఎందుకు రావడంలేదో! తెచ్చుకున్న తెలంగాణను నిలబెట్టుకోవడంలో కూడా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. ఇది ఆలోచించాల్సిన అవసరమున్నది. తెలంగాణ సమాజం అట్లా ఘాటుగా స్పందిస్తేనే కాంగ్రెస్ పాలకులు దుష్ప్రచారం చేసి తప్పించుకోలేరు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు అడ్డగోలుగా నోరు పారేసుకోలేరు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడుతారుడ ఈ విషయం కొందరు ఎందుకు అర్థం చేసుకోవడంలేదు? అడ్డగోలుగా జరుగుతున్న దుష్ప్రచారంపై మౌనంగా ఉంటే, అది అంగీకారంలా భావిస్తారు. మరింత రెచ్చిపోయి విమర్శిస్తారు.. విమర్శిస్తున్నారు. అసలు కుట్రకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఆఖరికి కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం పేరుతో పక్క రాష్ట్రాలకు నీళ్లను తరలించుకొనిపోవడమే అసలు కుట్ర. అసలు సంగతి ఇదే. ఇప్పటికే ఆ దిశగా చంద్రబాబునాయుడు, మోదీ ప్రభుత్వం కలిసి కుట్రలు పన్నుతున్న విషయం మనకు అర్థం కావాలి కదా? ఒకపక్క గోదావరి మీద కాళేశ్వరం కూలిపోయిందని, మరోపక్క కృష్ణా నుంచి మనకు నీటి వాటా లేదని, ఇట్లా అనేక వంకలు పెట్టి మన నీళ్లను శాశ్వతంగా తరలించుకుపోయే కుట్రను ఇంకా పసిగట్టకపోతే మనల్ని ఎవరు క్షమిస్తారు? కంచే చేను మేసినట్టు, రక్షకుడే భక్షకుడిగా మారినట్టుగా నదీ జలాల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఉన్నది. ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఆంధ్రా, ఉత్తరాది వాళ్లు పబ్బం గడుపుకొనే పెను ప్రమాదం ముంచుకొస్తున్నది. ఇంక తెలంగాణ సమాజానికి ఎవరు చైతన్యాన్ని నింపాలి?తెలంగాణ పర్యాటకం తెలంగాణ ద్రోహులు ఇంతటి కుట్రలు చేస్తుంటే అడ్డుకోలేమా? అంత వెనుకబడి ఉన్నామా? మనకు మనమే అర్థం కాకుండా పోతున్నామని అర్థమా? ఎట్లా అర్థం చేసుకోవాలి? ఇకనైనా మనకంటూ సొంత ఆలోచనలు ఉండవా? ఏది వాస్తవం, ఎవరు మన కోసం పని చేస్తున్నారు? అనే అవగాహన ఉండాలి. ఓటును సరిగ్గా వినియోగించుకోకుంటే అది ఎంత ప్రమాదకరమైనదో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్‌ను తెచ్చి నెత్తిన పెట్టుకున్నప్పటి నుంచి ఇప్పుడు జరుగుతున్న పరిణామాల వరకు అన్నీ అర్థం చేసుకోవాలి. అంత అర్థం కాకపోవడానికి, అత్యాశకు పోయి, మన నెత్తిన మనమే చేయి పెట్టుకునేందుకు మనమేమైనా భస్మాసురులమా? ఇప్పటికైనా మేలుకోకపోతే మళ్ల 50 ఏండ్ల కిందటి పరిస్థితి లెక్క పల్లెలు నీటికి కరువై సాగు భూములు మళ్ల ఎండిపోతే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం కూలిపోయి, అన్ని రంగాలు కుదేలైపోయి.. యుద్ధానంతర పరిస్థితిని తెలంగాణ ఎదుర్కోవాల్సి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త.!

# సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల బంధువు

**అబిడ్స్, ఏప్రిల్ 2 : పల్లె వెలుగు**

సామాన్య కల్లుగీత వృత్తి చేసుకుంటూనే బహుజన రాజ్యాన్ని నిర్మించిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. అంబాల నారాయణగౌడ్ అధ్యక్షతన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గౌడ సంఘాల సమన్వయ కమిటీ, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ సామాన్య కల్లుగీత వృత్తి చేసుకుంటూనే బహుజన రాజ్యాన్ని నిర్మించిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. అంబాల నారాయణగౌడ్ అధ్యక్షతన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గౌడ సంఘాల సమన్వయ కమిటీ, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని నాడు వేల బహుజనుల సైన్యాన్ని ఏర్పాటు చేసి, ఒక్కొక్క కోటకు ఒక్కొక్క బహుజనుడిని రాజుగా చేసిన గొప్ప చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని పేర్కొన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం నెలకొల్పే పాపన్న విగ్రహ రూపకల్పనకు బీసీ, గౌడ సంఘాల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పాపన్న కోటలను పరిరక్షించాలని, పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, పార్కులు, నూతనంగా నిర్మించే కారిడార్లు, రోడ్లకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. మాజీ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టీ



చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, విప్లవ గాయనీ విమలక్క, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ ప్రసంగించి.. సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల బంధువని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ హేట్ స్పీచ్ బిల్లు-2026'ను వెంటనే ఉపసంహరించాకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖ రాశారు. 'మొహబ్బత్‌కి దుకాన్' అంటూ దేశమంతా రాహుల్‌గాంధీ తిరుగుతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఆ దుకాన్‌ను హైదరాబాద్‌లో తగులపెడుతున్నారని విమర్శించారు.

# లక్షల కోట్లు కాజేసే కుట్ర -రౌండ్‌టేబుల్ సమావేశంలో విద్యార్థి సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్ 03 పల్లె వెలుగు

మూసీ పునర్జీవం పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసే కుట్రలకు కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మూసీ పునర్జీవం లక్ష కోట్లు ప్రజాధనం దోపిడికి వ్యతిరేకంగా గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు విద్యార్థి సంఘాలు హాజరయ్యాయి. మూసీ అభివృద్ధి పేరిట పేదల బతుకులు ఛిద్రం. బాధితులకు అండగా మేముంటాం .. భరోసానిచ్చేలా ఉద్యమ కార్యాచరణ మూసీ పునర్జీవం పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసే కుట్రలకు కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మూసీ పునర్జీవం లక్ష కోట్లు ప్రజాధనం దోపిడికి వ్యతిరేకంగా గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు విద్యార్థి సంఘాలు హాజరయ్యాయి. మూసీ ప్రాజెక్టుతో కాంగ్రెస్ చేసిన దోపిడీ ప్రణాళికలు, బాధితుల హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి తీరును ఎండగట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ముఖ్య అతిథిగా, బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్‌తోపాటు, పలువురు విద్యావేత్తలు, పర్యావరణ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొ. లింబాద్రి, ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రొ. గాలి వినోద్ కుమార్, టీఎస్‌యూ, అంసా, పీడీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాల నాయకులు, మూసీ బాధితులు పాల్గొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న లక్ష కోట్ల దోపిడీకి వ్యతిరేకిస్తూ.. బాధితులకు భరోసానిచ్చేలా కార్యాచరణ ఉంటుందన్నారు. రేవంత్ ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్‌వీ ప్రెసిడెంట్ లక్ష కోట్ల ధనదాహంతో వందలా ది మందిని నిరాశ్రయులు చేస్తూ, ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసే రేవంత్‌రెడ్డి ఆగడాలను అడ్డుకట్ట వేస్తాం. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విద్యార్థి లోకం పోరాడుతుంది. ఒక్క ఇంటినీ కూల్చకుండా, ఒక్క కుటుంబానికి నష్టం కలిగించకుండా బీఆర్ఎస్ హయాంలో మూసీ సుందరీకరణ పనులు సాగాయి. 31 ఎస్‌టీపీలను మాజీ సీఎం కేసీఆర్ నిర్మించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్‌టీపీల నిర్మాణ పనులను కొనసాగించడం లేదు. గ్రీన్ ఛానల్ ద్వారా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను మంజూరు చేస్తామన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పౌష్టికాహారాన్ని అందించకుండానే 120 మంది గురుకుల విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారు. తెలంగాణలో ఫాసిస్టు పాలన. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ గాంధీ తిరుగుతుంటేడ అదే రాజ్యాంగాన్ని రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఖూనీ చేసి, ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా, పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యంగా, రాజ్యాంగ, చట్ట విరుద్ధంగా, మూసీ ప్రాజెక్టును చేపట్టాలని చూస్తున్నారు. 10వేల కుటుంబాలకు మాత్రమే నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి వేల కోట్ల ఆదాయం వస్తుందనీ చెబుతూ రేవంత్ రెడ్డి లక్షన్నర కోట్ల దోపిడీ చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. వేలాది కుటుంబాలు, లక్షలాది మంది ప్రజలు అడ్డా కూలీలుగా మారే ప్రమాదం ఉందని, లక్షలాది రూపాయాలు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, 2023లోనే 5లక్షల కోట్లు తినడానికి భారీ కుట్ర జరిగింది.తెలంగాణ పర్యాటకం. ముఖ్యమంత్రి కాగానే, హోం శాఖ, విద్యాశాఖ, సాధారణ, మున్సిపల్ పాలన వంటి కీలకమైన శాఖలను ఆయన దగ్గరే ఉంచుకున్నారు. ఇక రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖలను చేతిలో పెట్టుకున్న పొంగులేటి ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కాంగ్రెస్ నేత ధనదాహం లగచర్లతో బయటపడి, ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కేసీఆర్ ఫార్మా కంపెనీలకు కేటాయించిన భూములను సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో అక్కడి కంపెనీలను బయటకు పంపించారు. ఇప్పుడు 3200 ఎకరాల మూసీ సుందరీకరణ పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.నదిని పునర్జీవం చేయాలంటే కొన్నిసార్లు వెయ్యి సంవత్సరాలు కూడా పట్టవచ్చు. 400 ఏండ్ల కిందట నిర్మించిన హుస్సేన్ సాగర్ ఇప్పటికీ మురికిగానే ఉంది. థేమ్స్ నది గత 150 ఏండ్లుగా క్లీనింగ్ పనులు సాగుతూనే ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 1.7లక్షల కోట్లు అక్కడి ప్రభుత్వం ఖర్చు చేసింది. కానీ రెండున్నరేళ్లలోనే 1.5లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారు. ఈ దోపిడిని అడ్డుకోవడానికి అందరం కలిసి పోరాడాలి. ఫీజు బకాయిలు, 2లక్షల ఉద్యోగాలు, ఆరు గ్యారంటీలు, 420 హామీలు, తెలంగాణ కమిషన్ రిపోర్టు మీద, గురుకుల విద్యార్థుల మరణాలపై విద్యార్థి సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలి. బీఆర్ఎస్‌వీతో అన్ని విద్యార్థి సంఘాలు భాగస్వామ్యంతో ప్రజా వ్యతిరేక విధానాలకు నిలువరించాలి.ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నేత అభివృద్ధి పేరిట పేదల బతుకులు ఛిద్రం. అభివృద్ధి పేరిట కాంగ్రెస్ చేస్తున్న విధ్వంసంతో పేదల బతుకులు ఛిద్రమైపోతున్నాయి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి. మూసీ నది పునర్జీవనానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. కానీ పేదల ఇండ్లను కూల్చి, వేలాది కుటుంబాలపై జరిగే విధ్వంసాన్ని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదు. లక్షలాది మూసీ బాధితులకు విద్యార్థి సంఘాలు తోడుగా ఉండటం అభినందనీయం. మాజీ సీఎం కేసీఆర్ మూసీ సుందరీకరణ కోసం శాస్త్రీయ విధానాలను రూపొందించారు. పకడ్బందీ ప్రణాళికలతో 31 ఎస్‌టీపీలను నిర్మించారు. ఒక్క ఇంటినీ కూల్చకూడదని స్పష్టమైన మార్గాలను కూడా ఇచ్చిన గొప్ప మానవతావాది కేసీఆర్. కానీ డీపీఆర్ లేకుండానే లక్షల కోట్ల వ్యయంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. భూసేకరణ చట్టం-2013 అమలు చేయకుండా, నిబంధనలు ఉల్లంఘించడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుంది. మూసీ పరీవాహక ప్రాంతాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతున్నది. దీంతో ఇండ్లు కోల్పోయి వందలాది పేద కుటుంబాలు ఆశ్రయం లేకుండా పోతుంది. ప్రజల హక్కులను పరిరక్షించేలా, జీవనోపాధి రక్షణ కోసం, మూసీ బాధితుల పక్షాన విద్యార్థి సంఘాలు కలిసి ఉద్యమించాలి. సత్యం, ధర్మం వైపు నిలబడుతూ ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన అవసరం రాష్ట్రంలో ఏర్పడింది. దాసోజు శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విల్లాకు విల్లా పరిహారంగా ఇస్తారా? రూ. 10 కోట్లు విలువ చేసే రిచ్‌మండ్ విల్లా గేటెడ్ కమ్యూనిటీలో 50 విల్లాలకు నోటీసులు అంటించారు. ప్లాట్‌కు ప్లాటు, ఫ్లాట్‌కు ఫ్లాట్ పరిహారం ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డిడ మరీ విల్లాల్లో ఉండే వారికి కూడా అదే తీరుగా పరిహారం ఇస్తారా? గతంలో ఉన్న 9 మీటర్ల నిబంధను ఇప్పుడు 50 మీటర్ల వరకు బఫర్ జోన్ మారింది. ఇప్పటి లెక్కల ప్రకారం ఎప్పుడో కట్టుకున్న మధు పార్క్ రిడ్జ్‌కు విలువే లేదంటున్న సీఎం రేవంత్ రెడ్డిడ మరీ బఫర్ జోన్‌లో కట్టబోయే హైరైజ్‌లకు ఎలా విలువ కడుతారు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన ఎస్‌టీపీలను పూర్తి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వండ మూసీ సుందరీకరణ పేరిట జనాలను రోడ్డున మాత్రం పడేస్తున్నది. మూసీ పరీవాహకంలో ఉన్న పీ అండ్ టీ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, రిచ్‌మండ్ విల్లాలు, హిమయత్ సాగర్ వెంబడి ఉండే ఎన్నో కాలనీల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం భయాందోళనకు గురిచేస్తున్నది. ప్రేమ్‌కుమార్, బండ్లగూడ అధ్యయనమే లేకుండా ప్రాజెక్టులు కడతారా? రిచ్‌మండ్ విల్లాలో ఉంటున్నా మూసీ బాధితుడినే. లక్షన్నర కోట్లకు మూసీ ప్రాజెక్టును చేపడుతామని చెబుతున్నారు. మరీ ఇప్పటివరకు ఎన్ని నిధులను ప్రాజెక్టు కోసం సమకూర్చారు. ఎకాలజీ, ఎన్విరాన్‌మెంట్, సోషియో అసెస్‌మెంట్ లేకుండానే ప్రాజెక్టును చేపడుతున్నారు. శాస్త్రీయ విధానంలోనే కాలుష్య కారకాలను తగ్గించి, స్థానికంగా ఉండే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించవచ్చు. 13న ప్రజెంటేషన్‌లో ఎక్కడా నదిలో చేరుతున్న పారిశ్రామిక వ్యర్థాలు, ఫార్మా కంపెనీల రసాయనాలను అడ్డుకుంటామని చెప్పలేదు. దీంతో లెక్కకు మించిన యాంటీ బయాటిక్స్ అవశేషాలతో నదీ గర్భం కలుషితమవుతుంది. కానీ సర్కార్ మాత్రం నది పరివాహక ప్రాంతంలో ఉండే జనాలను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్నది. పేదలే లక్ష్యంగా కూల్చివేతలు చేపడుతున్న సర్కార్‌కు ప్రజలే బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ అవశ్యకత గురించి మాట్లాడకుండా ఎంతసేపు ఇండ్లను కూల్చేందుకు సర్కార్ ప్రయత్నం చేస్తున్నది. శరత్ బాబు, అగ్రికల్చర్ సైంటిస్ట్ ప్రాజెక్టు కోసం ఇండ్లను ఇవ్వం. సామాన్యుడికి ఏమాత్రం ఉపయోగపడనీ మూసీ సుందరీకణ పేరిట, వందలాది ఇండ్లను కూల్చుస్తామంటే ఊరుకునేది లేదు. మూసీని పరిరక్షించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కార్‌కు గనుక ఉంటేడ ముందుగా యథేచ్ఛగా చేరుతున్న మురుగునీటిని, పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టాలి. రిచ్‌మండ్ విల్లాలు, హిమయత్ సాగర్ వెంబడి ఉండే ఎన్నో కాలనీల ప్రజలను కాంగ్రెస్




ప్రభుత్వం భయాందోళనకు గురిచేస్తున్నది. ప్రేమ్‌కుమార్, బండ్లగూడ అధ్యయనమే లేకుండా ప్రాజెక్టులు కడతారా? రిచ్‌మండ్ విల్లాలో ఉంటున్నా మూసీ బాధితుడినే. లక్షన్నర కోట్లకు మూసీ ప్రాజెక్టును చేపడుతామని చెబుతున్నారు. మరీ ఇప్పటివరకు ఎన్ని నిధులను ప్రాజెక్టు కోసం సమకూర్చారు. ఎకాలజీ, ఎన్విరాన్‌మెంట్, సోషియో అసెస్‌మెంట్ లేకుండానే ప్రాజెక్టును చేపడుతున్నారు. శాస్త్రీయ విధానంలోనే కాలుష్య కారకాలను తగ్గించి, స్థానికంగా ఉండే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించవచ్చు. 13న ప్రజెంటేషన్‌లో ఎక్కడా నదిలో చేరుతున్న పారిశ్రామిక వ్యర్థాలు, ఫార్మా కంపెనీల రసాయనాలను అడ్డుకుంటామని చెప్పలేదు. దీంతో లెక్కకు మించిన యాంటీ బయాటిక్స్ అవశేషాలతో నదీ గర్భం కలుషితమవుతుంది. కానీ సర్కార్ మాత్రం నది పరివాహక ప్రాంతంలో ఉండే జనాలను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్నది. పేదలే లక్ష్యంగా కూల్చివేతలు చేపడుతున్న సర్కార్‌కు ప్రజలే బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ అవశ్యకత గురించి మాట్లాడకుండా ఎంతసేపు ఇండ్లను కూల్చేందుకు సర్కార్ ప్రయత్నం చేస్తున్నది. శరత్ బాబు, అగ్రికల్చర్ సైంటిస్ట్ ప్రాజెక్టు కోసం ఇండ్లను ఇవ్వం. సామాన్యుడికి ఏమాత్రం ఉపయోగపడనీ మూసీ సుందరీకణ పేరిట, వందలాది ఇండ్లను కూల్చుస్తామంటే ఊరుకునేది లేదు. మూసీని పరిరక్షించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కార్‌కు గనుక ఉంటేడ ముందుగా యథేచ్ఛగా చేరుతున్న మురుగునీటిని, పారిశ్రామిక వ్యర్థాలను పెండింగ్‌లో ఉన్న ఎస్‌టీపీలను పూర్తి చేసి, ఒక్క చుక్క మురుగు నీరు నదిలోకి చేరకుండా జాగ్రత్త వహించాలి. అంతే తప్ప.. ఏ మాత్రం అక్కర్లేని ప్రాజెక్టు కోసం తమ ఇండ్లును కూల్చి, వేలాది ఎకరాలను లాక్కోవాలని చూస్తే మాత్రం తప్పనిసరిగా ప్రతిఘటన ఎదుర్కోవాల్సిందే. ఈ ప్రాజెక్టు కోసం మా ఇండ్లను, జీవితాలను కోల్పోవడానికి సిద్ధంగా లేమనే విషయాన్ని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గ్రహించాలి. విశాలక్షి, హైదర్‌షా కోట్ అపార్ట్‌మెంట్ వద్దంటే హైరైజ్ ఎందుకు? మార్చి 13న స్టార్ హోటల్‌లో పెట్టిన పీపీటీ, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పేరిట మూసీ ప్రాజెక్టును గందరగోళంగా కాంగ్రెస్ సర్కార్ మార్చివేసింది. ఎప్పుడో అన్ని అనుమతులతో కట్టుకున్న ఇండ్లను, కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీరో వాల్యూగా ప్రకటిస్తున్నారు. మరీ మధు పార్క్ రిడ్జ్ వద్దు అంటేడ ఆ ప్రాంతంలో ఎలా హైరైజ్ ప్రాజెక్టులకు అనుమతిస్తారు. గీతిక, మధు పార్క్ రిడ్జ్. రేవంత్.. ల్యాండ్ చోర్.. బీజేపీ దేశంలో ఓటు చోర్‌కు పాల్పడితేడ అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ నగరంలో ల్యాండ్ చోర్ చేస్తున్నది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు వేల కోట్ల భూములపై సర్కార్ పెద్దలు దృష్టి పెట్టారే తప్ప.. సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచన లేకుండా పోయింది. ఎంత సేపు అసైన్డ్ భూములు గుంజుకుందామా? లేక ఇండస్ట్రియల్ ల్యాండ్ పార్కుల్లను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడదామా? మూసీ పేరిట వేల కోట్ల రూపాయాలను జేబులు నింపుకొందామా? అనే ఆలోచన తప్ప.. రేవంత్‌రెడ్డి సర్కార్ మదిలో ఇంకొకటి రావడం లేదు. పేద, మధ్యతరగతి ప్రజలను రోడ్డున పడేసి ప్రాజెక్టుల పేరిట జరిగే దోపిడీని విద్యార్థి సంఘాలుగా కచ్చితంగా అడ్డుకుంటాం. బీఆర్ఎస్‌వీ ఇచ్చిన పిలుపుతో మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలకు భరోసానిచ్చేలా విద్యార్థి సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. సుమిత్, పీడీఎస్‌యూ(జీ) నేత ఆరు గ్యారెంటీల తరహా మోసమే.. ఆరు గ్యారెంటీల అమలు చేయకుండా జనాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.. అసలు మేనిఫెస్టోలోని లేని మూసీ గురించి ఎందుకు ఆరాట పడుతుందనే అంతు చిక్కడం లేదు. తండాల నుంచి మూసీ పరివాహకంలో వేలాది మంది గిరిజనులు, చిన్నాచితక పనులు చేసుకుంటూ నగరంలో జీవనం సాగిస్తున్నారు. అలా కూడబెట్టిన పైసలతో రేకుల షెడ్డుతో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. కానీ అవేవి పట్టించుకోకుండా, మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్లను కూల్చేందుకు రేవంత్ రెడ్డి చూస్తున్నారు.

# ఐటీలో ఊచకోత ప్రపంచ టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ)



హైదరాబాద్, ఏప్రిల్ 03 పల్లె వెలుగు

భారీ కుదుపులు తెస్తున్నది. నిన్నటివరకు ఆకర్షణీయంగా నిలిచిన ఐటీ జాబ్ నిర్వచనం మారిపోతున్నది. కంపెనీల ఉద్యోగాల ఊచకోత టెకీలకు కునుకు లేకుండా చేస్తున్నది. ఏఐ ఆధారిత వ్యవస్థల కోసం కంపెనీలు చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో ఉద్యోగాలు హుష్‌కాకి అవుతుండటమే ఇందుకు కారణం. ప్రపంచ టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) భారీ కుదుపులు తెస్తున్నది. నిన్నటివరకు ఆకర్షణీయంగా నిలిచిన ఐటీ జాబ్ నిర్వచనం మారిపోతున్నది. కంపెనీల ఉద్యోగాల ఊచకోత టెకీలకు కునుకు లేకుండా చేస్తున్నది. ఏఐ ఆధారిత వ్యవస్థల కోసం కంపెనీలు చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో ఉద్యోగాలు హుష్‌కాకి అవుతుండటమే ఇందుకు కారణం. ఆరకిల్ నుంచి అమెజాన్ వరకు దిగ్గజ కంపెనీలు సైతం ఉద్యోగాలను ఊడగొడుతున్నాయి. ఈ కోతలు ఇండియాకూ పాకాయి. ఆరకిల్ ఇండియా మొన్న మంగళవారం ఒకేరోజు 2,500 మందికి ఉద్వాసన పలికింది. 'ఈ రోజు మీకు చివరి పనిరోజు' అనే సందేశాలు అందుకున్న టెకీలు అవాక్కయ్యారు. భారత్‌లో ఆరకిల్ మొత్తం సిబ్బంది 30 వేల మంది. అందులో ఇప్పటివరకు 12 వేలమందికి పైగా పింక్ స్లిప్పులు అందుకున్నారు. దీనిని బట్టి తొలగింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేయవచ్చు. మరికొన్ని వారాల్లో మరిన్ని తొలగింపులు ఉంటాయని వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 30 వేల పైచిలుకు ఉద్యోగులను ఆరకిల్ తొలగిస్తున్నది. భారతదేశంలో అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టీసీఎస్ తన ఆరు లక్షల మంది సిబ్బందిలో 2 శాతం, అంటే 12 వేల మందిని తొలగించింది. మైక్రోసాఫ్ట్, ఇంటెల్, బ్లాక్, మెటా, యాపిల్.. ఇలా పేరున్న కంపెనీలన్నీ భారం తగ్గించుకొనే పనిలో పడ్డాయి. ఏఐతో మానవాళికి ముప్పు పలువురు హెచ్చరించారు. ఇప్పుడు టెకీల మెడకు ఏఐ ఉచ్చు బిగిస్తున్నది. సుమారు రెండు దశాబ్దాల ఐటీ పొంగు క్రమంగా చల్లారుతున్నది. 2005-2020 మధ్యకాలంలో దూకుడు చూపిన ఐటీ కంపెనీలు రిక్రూట్‌మెంట్‌కు బ్రేకులు వేస్తున్నాయి. వార్షిక ఆదాయాలు, ఉద్యోగాల పెరుగుదల 15 శాతం నుంచి కొవిడ్ అనంతరకాలంలో 5-6 శాతానికి పడిపోయింది. ఇప్పుడు ఏఐ దెబ్బకు కోతలు తారస్థాయికి చేరుకున్నాయి. సంస్థ వ్యాపార అవసరాల రీత్యా అనేక జాబ్స్ నిరర్థకంగా మారుతున్నాయని కంపెనీలు అంటున్నాయి. గత ఏడాది సుమారు 1,12,732 మంది టెకీలు రోడ్డున పడ్డారు. ఈ ఏడాది ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉండే అవకాశాలు స్పష్టంగానే కనిపిస్తున్నాయి. 2031 నాటికి ఆటోమేషన్ కుదుపు 20 శాతం వరకు ఉండొచ్చని ఐటీపై నీతిఆయోగ్ విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది. ఏఐ దూసుకొస్తున్న నేపథ్యం ఓ వైపు, ఆర్థిక అస్థిరతలు మరోవైపు అడకత్తెరలా బిగుస్తుండటమే ఇందుకు కారణమని చెప్పాలి. ఉద్యోగాల కోత అనేది నాణేనికి ఒకవైపు మాత్రమే. ఎందుకంటే ఐటీ పరిశ్రమ ఓ పెద్ద మలుపులో నిల్చున్నది. ఏఐ ప్రభావంతో సాధారణ కోడింగ్ ఉద్యోగాలు కొండెక్కుతున్నాయి. సాంప్రదాయిక పని పద్ధతులకు కాలం చెల్లిపోయి ఒకరకం ఉద్యోగాలకు డిమాండ్ తగ్గుతున్నప్పటికీ, మరోరకం ఉద్యోగాల అవసరం క్రమంగా పెరుగుతుండటం ఆశాజనకంగా ఉన్నది. ఏఐని నియంత్రించేది అంతిమంగా మనుషులేనన్నది నిర్వివాదాంశం. జాబ్ మార్కెట్‌ను ఏఐ కొత్తపుంతలు తొక్కిస్తున్నది. గత రెండేండ్ల కాలంలోనే 13 లక్షల ఉద్యోగాలను ఏఐ సమకూర్చింది. సరికొత్త టెక్ యుగానికి ఏఐ, డాటా, డిజిటల్ ఇంజినీరింగ్ ప్రావీణ్యాలు ముఖ్యావసరాలుగా ఎదిగివస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ప్రావీణ్యాలు సంతరించుకోవడం ఒక్కటే పరిష్కారమని టెకీలూ గుర్తించాలి.

# కేసీఆర్ హయాంలోనే గ్రామ వికాసం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 2 : పల్లె వెలుగు



గ్రామాల వికా సం జరిగితే రేవంత్ హయాంలో విధ్వం సం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న ట్లు దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అన్న నినాదాన్ని నిజం చేసిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రేవంత్ హయాంలో విధ్వంసం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ వనపర్తి కేసీఆర్ హయాంలోనే గ్రామాల వికా సం జరిగితే రేవంత్ హయాంలో విధ్వం సం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న ట్లు దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అన్న నినాదాన్ని నిజం చేసిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. నాడు గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత , హరితహారం కార్యక్రమాలు చేపట్టడం వల్ల అడవుల శాతం పెం చి పల్లె ప్రకృతిని కాపాడి ప్రజల ఆ రోగ్యాన్ని కాపాడారన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లోనే కాన్పులు చేయాలి

రామన్నపేట, ఏప్రిల్ 3 : పల్లె వెలుగు

యాదాద్రి కలెక్టర్ అనురాగ్ జయంతి వందశాతం కాన్పులు ప్రభుత్వ దవాఖానల్లోనే చేసే విధంగా వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. వందశాతం కాన్పులు ప్రభుత్వ దవాఖానల్లోనే చేసే విధంగా వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఫార్మసీని పరిశీలించి, అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్,ఓపీ, ల్యాబ్‌లను



పరిశీలించారు. దవాఖాన బిల్డింగ్‌ను, డ్రైనేజీని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని టీఎస్ ఐఎండీసీ డీఈని ఆదేశించారు. దవాఖాన పరిధిలోని పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో జరిగిన కాన్పుల వివరాలను పీహెచ్‌సీల వారీగా సమీక్షించారు. యాభై శాతం కన్నా ఎక్కువ కాన్పులు ప్రైవేటు దవాఖానల్లోనే జరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీహెచ్, డీఎంహెచ్ఓలు ప్రతినెలా మొదటి వారంలో కాన్పులపై సమీక్ష సమావేశం నిర్వహించి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దవాఖాన ప్రాగణంలో చెట్లు నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గరిక సత్యనారయణకు సూచించారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ చిన్నా నాయక్, డీఎంహెచ్‌వో మనోహార్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో రాములు, దవాఖాన సూపరింటెండెంట్ శ్వేత ప్రియాంక, వైద్యులు, నర్సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధాలు ఆపాలని ప్రపంచ శాస్త్రవేత్తల వినతి

ఏప్రిల్ 3 : పల్లె వెలుగు

మానవీయ విలువల్ని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుతం (2026) జరుగుతున్న యుద్ధాలన్నింటినీ తక్షణం ఆపాలని ప్రపంచ శాస్త్రవేత్తలు కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పరిశోధనాశాలల్లోని శాస్త్రవేత్తలు, వివిధ విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్లు సంతకాలు చేసి, ఐక్యరాజ్యసమితికి పంపారు. వీరి సంఖ్య నాలుగు వేలకు మించి ఉంది. ఇందులో అన్ని దేశాల వైజ్ఞానికులతో పాటు మన భారతీయ శాస్త్రవేత్తలు కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఇది మనం సంతోషించాల్సిన విషయం. సంతకాలు చేసిన వారిలో నోబెల్ బహుమతి గ్రహీతలు (14), దిరక్ ప్రయిజ్ గ్రహీతలు (34) బ్రేక్ త్రూప్రయిజ్ (20) ఫీల్డ్ మెడల్ (5), ఉల్ఫా ప్రయిజ్ (4) వంటి ప్రతిష్టాత్మకమైన బహుమతులు స్వీకరించిన వారు ఉన్నారు. వీరంతా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటానియో గుట్రెస్‌కు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూకు, అతని మిత్రుడికి కలిపి లేఖ రాశారు. లేఖలో వాళ్ళు రాసిన అంశాలన్నీ అందరూ ఆలోచించదగినవి. శాస్త్రవేత్త అయినవాడు మొదట మానవవాది అవుతాడని నేను ఎప్పుడూ చెపుతుంటాను. ఆ విషయమే ఈ నాలుగు వేల మంది శాస్త్రవేత్తల చొరవతో మరోసారి రుజువైంది. అక్టోబర్ 2023లో హమాస్ దాడులు చేసింది నిజమే! దాన్ని శాస్త్రవేత్తలంతా ఖండించారు. అయితే ఆ సాకుతో ఇజ్రాయిల్ ఏళ్లకేళ్లు ఇతర దేశాల మీద దాడులు చేయడం మానవ హననానికి దారితీసింది కదా? దానికితోడు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను యుద్ధంలోకి లాగడం, ఆయన అనాలోచితంగా యుద్ధానికి పూనుకోవడం మనుషులైన వారెవరూ హర్షించరు. నోబెల్ శాంతి బహుమతి కావాలని అంగలార్చినవాడు ఒక "వార్ క్రిమినల్"గా మిగిలిపోవడం ఏమైనా బావుందా? అమెరికన్ పౌరులే జరుగుతున్న యుద్ధాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు కదా? మరి ఆ విషయం అమెరికా అధ్యక్షుడు పట్టించుకోడా? ఇంతెందుకూ? అమెరికా దేశ ఉపాధ్యక్షుడే "యుద్ధం ఒక తప్పుడు నిర్ణయమని"- చెప్పి, తనను తాను ఆ నిర్ణయానికి దూరం చేసుకున్నాడు కదా? ఇప్పుడు తక్షణం యుద్ధం ఆపి, బందీలుగా నిర్బంధించిన వారిని వెంటనే విడుదల చేయాలి. నిరాశ్రయులైన వారిని వెంటనే ఆదుకోవాలి. నిరాశ్రయుల సమస్య ఒక అంతర్జాతీయ సమస్య కాబట్టి, అన్నిదేశాల ప్రభుత్వాలు కలిసి వచ్చి నిరాశ్రయుల్ని ఆదుకోవాలని చైనా పిలుపునిచ్చింది. అంతే కాదు, 'తనకు సాధ్యమైనంత సహాయం' తక్షణం అందిస్తానని కూడా ప్రకటించింది. నిరాశ్రయుల్లో సంవత్సరం కూడా నిండని పసిపాపలు వేలవేల సంఖ్యలో ఉన్నారు. వారి పరిస్థితి ఏమిటీ? ఈ యుద్ధాలు, రాజకీయాలతో ఏమాత్రం సంబంధం లేని వాళ్లు కదా వాళ్లూ? మానవత్వాన్ని పరిరక్షించే దిశలో మానవ శ్రేయస్సును కోరుతూ జీవితాంతం వైజ్ఞానిక పరిశోధనల్లో మునిగే శాస్త్రవేత్తలు కూడా యుద్ధం వల్ల పెద్దగా నష్టపోయారు. పరిశోధనాశాలలు, యూనివర్సిటీ భవనాలు చాలా చోట్ల ధ్వంసమయ్యాయి. వారు పనిచేసే వాతావరణం కూడా లేదు. కానీ, అంతకంటే అధ్వాన్నమైన స్థితి బయట సమాజంలో కనిపిస్తూ ఉంది. కాబట్టి, మానవత్వాన్ని పరిరక్షించే దిశలో శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ముందుకొచ్చారు. దేశాధినేతల్ని, ప్రభుత్వాల్ని, అంతర్జాతీయ సంస్థల అధిపతుల్ని మాత్రమే కాదు, మొత్తానికి మొత్తంగా ప్రపంచజనావళిని కూడా ఈ విషయంలో కలిసి రావాలని అర్థించారు. "యుద్ధ విరమణ"కు అందరం కలిసికట్టుగా పాటు పడదాం! కేవలం శాంతి ద్వారానే సమసలు పరిష్కారమవుతాయనీ, యుద్ధం ఎనాటికీ సమస్యల్ని పరిష్కరించలేదని ఆ లేఖలో ఉటంకించారు. గతకాలంలోని మహానుభావులు చెప్పింది ఇదే- ఇప్పుడు అనుభవ పూర్వకంగా మనం తెలుసుకున్నది కూడా ఇదేనని వారు లేఖలో పేర్కొన్నారు. ప్రపంచాన్ని అత్యాధునిక యుగంలోకి తీసుకుపోవాలని మేం శాస్త్రజ్ఞులం తాపత్రయపడుతూ ఉంటే కొందరు అహంకారులు, స్వార్థపరులైన దేశాధినేతలు ప్రపంచాన్ని శరవేగంగా ఆదిమ సమాజంలోకి లాక్కుపోతున్నారు. ఈ పరిస్థితిని ప్రపంచ పౌరులందరూ నిర్ద్వందంగా ఖండించాలి! పరిస్థితులను సమైక్యంగా ఎదుర్కోవాలి!! అని శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు. యుద్ధంలో ధ్వంసమైన ప్రాంతాల దుర్భరమైన స్థితిగతులను మానవీయకోణంలో చూసినప్పుడు మనుషులైన వారందరూ స్పందించకమానరు. యుద్ధానికి బలైన పశ్చిమాసియా దేశాల్లోని పరిస్థితి అంతా ఒకేలా ఉంది. యుద్ధంతో సంబంధం లేని ఇతర దేశాలలో కూడా కొత్తకొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదాహరణకు వంటగ్యాసు కొరత, ఇంధనం కొరత వంటి సమస్యలు ప్రధానంగా కనిపిస్తూ ఉన్నా వాటిచుట్టూ అల్లుకున్న అనేక ఇతర సమస్యలు కూడా విశ్వరూపం చూపిస్తున్నాయి. ఆహారం కొరత, ఆరోగ భద్రత లేకపోవడం, రోడ్డు రవాణా ఆగిపోవడం, విమాన సర్వీసులు రద్దు కావడం ఇవన్నీ కాకుండా భవిష్యత్తరాలను అంధకారంలో ముంచే మరో విపత్కర పరిస్థితి దాపురించింది. అదేమంటే విద్యాసంస్థలు మూతపడడం !! లెబనాన్ బీరూట్‌లో లక్షల సంఖ్యల్లో జనం పబ్లిక్ పార్టీల్లో తాత్కాలిక గుడారాలు వేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. కారణం వారి ఇళ్లూ, భవనాలు, అపార్ట్‌మెంట్లు అన్నీ ధ్వంసమయ్యాయి. పునరుద్ధరించుకునే సౌకర్యం లేదు. డబ్బూ లేదు. దాడులు ఆగితే కదా ఏదైనా ఆలోచించుకోవడానికి? ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రపంచ శాస్త్రవేత్తలు కలిసికట్టుగా తమ అభ్యర్థనను ప్రపంచం ముందు పెట్టారు. ముఖ్యంగా యుద్ధంలో పాల్గొంటున్న దేశాధినేతలను కోరారు. ఐక్యరాజ్య సమితి చొరవతో పరిస్థితి చక్కబడుతుందన్న ఆశాభావం కూడా వెలిబుచ్చారు. వెంటనే యుద్ధం ఆపి, చేసిన తప్పిదాన్ని సరిదిద్దుకోవాలనీ-దేశాల మధ్య తలెత్తిన ఈ సమస్య చాలా జటిలంగా మారిపోయిందని, అది అంత సులభంగా ఈ పరిష్కారమయ్యే పరిస్థితి లేదని చెపుతూనే-యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం, దాని ప్రభావం మొత్తం భూగ్రహం మీదే తీవ్రంగా ఉంటుంది గనుక, తక్షణమే ముందు యుద్ధం ఆపాలని కోరారు. ప్రశాంత వాతావరణం కల్పించుకుని, శాంతి చర్చల ద్వారా పరిష్కార మార్గాలు వెతకాల్సి ఉంటుందని సూచించారు. ఇదే సమయంలో మనం భారతదేశ పౌరులుగా ఆలోచించుకోవాల్సింది ఆలోచించుకోవాలి కదా? మన కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకుంటూ ఉందా? సరైన విదేశాంగ విధానాలతో ముందుకు పోతోందా? ఆలోచించాలి కదా? ఇరాన్-భారత్ సంబంధం ఈ నాటిది కాదు. అది వేల సంవత్సరాలది. అది కేవలం ఆర్థిక పరమైన సంబంధం కాదు. అది భాషా, సాంస్కృతిక, ఆచార వ్యవహారాల, ఆహార నియమాల భవన నిర్మాణ శైలులకు సంబంధించిన అనేక విషయాలతో కూడుకున్న చాలా లోతైన అనుబంధం. అందువల్ల, ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు చూద్దాం! దేశాల మధ్య తలెత్తిన ఈ సమస్య చాలా జటిలంగా




మారిపోయిందని, అది అంత సులభంగా ఈ పరిష్కారమయ్యే పరిస్థితి లేదని చెపుతూనే-యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం, దాని ప్రభావం మొత్తం భూగ్రహం మీదే తీవ్రంగా ఉంటుంది గనుక, తక్షణమే ముందు యుద్ధం ఆపాలని కోరారు. ప్రశాంత వాతావరణం కల్పించుకుని, శాంతి చర్చల ద్వారా పరిష్కార మార్గాలు వెతకాల్సి ఉంటుందని సూచించారు. ఇదే సమయంలో మనం భారతదేశ పౌరులుగా ఆలోచించుకోవాల్సింది ఆలోచించుకోవాలి కదా? మన కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకుంటూ ఉందా? సరైన విదేశాంగ విధానాలతో ముందుకు పోతోందా? ఆలోచించాలి కదా? ఇరాన్- భారత్ సంబంధం ఈ నాటిది కాదు. అది వేల సంవత్సరాలది. అది కేవలం ఆర్థిక పరమైన సంబంధం కాదు. అది భాషా, సాంస్కృతిక, ఆచార వ్యవహారాల, ఆహార నియమాల భవన నిర్మాణ శైలులకు సంబంధించిన అనేక విషయాలతో కూడుకున్న చాలా లోతైన అనుబంధం. అందువల్ల, ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు చూద్దాం! ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఇజ్రాయిల్ అమెరికాలు కలిసి హత్య చేస్తే, మన దేశ ప్రభుత్వం ఖండించలేదు. వెంటనే సంతాపం కూడా ప్రకటించలేదు. అయితే, ఈ దేశప్రజలు దేశవ్యాప్తంగా ఆపని చేశారు. భారతదేశ ప్రజలకు తమపై గౌరవభావం ఉందని ఇరాన్ కూడా ఔదార్యం చూపింది. ఒకవైపు తనపై జరుగుతున్న దాడుల్ని ప్రతిఘటిస్తూనే మరోవైపు హార్ముజ్ జలసంధి దగ్గర ఆగిపోయిన భారత్‌నౌకల్ని అనుమతించి మన దేశానికి రానిచ్చింది. తమ ఈ యుద్ధం కారణంగా భారత ప్రజలు సమస్యలు ఎదుర్కోగూడదని, అందుకే అనుమతించి పంపించామనీ ఆదేశ నాయకులు ప్రకటిం చారు. ఈ విషయంలో భారత విదేశాంగ శాఖ పూర్తిగా విఫలమయినట్టే కదా? ఇవన్నీ ఇలా ఉంటే, మరొక ముఖ్యమైన విషయం ఉంది. ఇరాన్‌లో మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఆసుపత్రిని ఇజ్రాయిల్ అమెరికాలు కలిసి ధ్వంసం చేశాయి. భారతదేశానికి జాతిపిత అయిన మహాత్మాగాంధీ పేరుతో ఇరాన్ ప్రజలు ఎప్పుడో అక్కడ పెద్ద హాస్పటల్ కట్టుకున్నారు. ఈ దేశం పట్ల, ఈ దేశ స్వాతంత్ర్య యోధుల పట్ల ఇరాన్‌కు ఉన్న గౌరవభావం అందులో వ్యక్తమవుతోంది. అలాంటి పెద్ద సంస్థ ధ్వంసమైనప్పుడు భారత ప్రభుత్వ పెద్దలు నోరు విప్పాలా వద్దా? ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమే మంటే- భారత ప్రధాని ఇజ్రాయిల్ వెళ్లి వాళ్ల మెప్పు కోసం "ఇండియా మదర్ లాండ్ ఇజ్రాయిల్ ఫాదర్ లాండ్' అని అన్నారు. అయితే, ఆ ఇజ్రాయిల్ వాడే మన 'ఫాదర్ ఆఫ్ ద నేషన్'( జాతిపిత) పేరుతో ఉన్న ఒక పెద్ద హాస్పిటల్‌ను ధ్వంసం చేస్తే ప్రధాని గానీ, ఆయన సహచరులు గానీ నోరు మెదపలేదు. అదీ మన దేశ నాయకుల గొప్పతనం!! దేశభక్తికి పేటెంట్ పొందిన వాళ్లు కదా? గాంధీజీ బతికి ఉన్నప్పుడే ఓ మాట చెప్పారు. "అన్యాయం జరిగినప్పుడు నిశ్శబ్దంగా ఉండడమనేది పిరికి వాళ్ల లక్షణం!"అని ఇప్పటి మన దేశ జాతిపిత అప్పుడే గహించినట్టున్నారు.

# మంత్రి, ఎమ్మెల్యేకు నిరసన సెగ

వరంగల్ : ఏప్రిల్ 3 : పల్లె వెలుగు



గ్రేటర్ కార్పొరేషన్‌లో నిర్వహించి న వార్డు సభల్లో ప్రజాప్రతినిధులకు నిరసన సెగ తగిలింది. మంత్రి కొండా సురేఖతోపాటు పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణికి చేదు అనుభవం ఎదురైంది. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో వార్డు సభలు జరిగాయి. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని నిలదీసిన మహిళలు గ్రేటర్ కార్పొరేషన్‌లో నిర్వహించి న వార్డు సభల్లో ప్రజాప్రతినిధులకు నిరసన సెగ తగిలింది. మంత్రి కొండా సురేఖతోపాటు పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణికి చేదు అనుభవం ఎదురైంది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో వార్డు సభలు జరిగాయి. 12వ డివిజన్ దేశాయిపేట వార్డు సభలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, 29వ డివిజన్ రామన్నపేటలో వార్డు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మహిళలు నిలదీశారు. దేశాయిపేట వార్డు సభలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖను పలువురు మహిళలు నిలదీశారు. తాము ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నాయని, ఇంతవరకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపిక పట్టాలమ్మా.. అని మంత్రి సురేఖ అనడంపై మహిళలు మండిపడ్డారు. మంత్రి సురేఖ వస్తున్నారన్న సమాచారంతో ప్రజలు పెద్దఎత్తున సభకు హాజరై, తమ సమస్యలు చెప్పుకొనే ప్రయత్నం చేసినా పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి వద్దకు వెళ్లనీయలేదు. ప్రజలు ఇచ్చే వినతి పత్రాలు తీసుకోకుండానే మంత్రి వార్డు సభ నుంచి వెళ్లిపోయారు. ఇలా వచ్చి అలా వెళ్లడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 29వ డివిజన్ రామన్నపేట వార్డు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మహిళలు నిలదీశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, భర్త చనిపోయినా పింఛన్ రావడం లేదని ఓ మహిళ ఎమ్మెల్యేను నిలదీసింది. వరద సహాయం అందరికీ ఇచ్చామని చెప్పిన ఎమ్మెల్యేను స్థానిక మహిళలు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. బంగ్లాలో ఉన్న వారికి ఇచ్చారని, మూడు రోజులు వరద నీటిలో ఉన్న వారకి సహాయం అందలేదన్నారు. కాగా, గ్రామసభలో నిలదీసిన మహిళపై ఎమ్మెల్యే నాయిని అసహనం వ్యక్తం చేశారు. వరద సహాయం అందలేదు.. పింఛన్ రావడం లేదని ప్రశ్నిస్తే 'ఉండమ్మా.. ఎవ్వరో చెప్పింది ఇక్కడ చెప్పడం కాదు. దరఖాస్తు చేసుకున్న రసీదు ఉంటే పట్టుకొని రా' అంటూ ఆయన అసహనంతో ముక్తసరి సమాధానం చెబుతూ వెళ్లిపోయారు. ఎమ్మెల్యే తీరుపై గ్రామసభ ముగిశాక మహిళలు శాపనార్థాలు పెట్టుకుంటూ ఇండ్లకు వెళ్లిపోయారు. మళ్లీ ఓట్లకు వచ్చినప్పుడు సంగతి చెబుతాం.. అంటూ ఆవేశంతో తిట్ల పురాణం అందుకున్నారు.

# ఐతే సెటిల్‌మెంట్.. లేదంటే కేసు

ఖైరతాబాద్, ఏప్రిల్ 2 : పల్లె వెలుగు



రాష్ట్రంలోనే ఆ ఠాణా ఓ ప్రత్యేకం.. అయినా రెండేళ్లుగా ఈ పీఎస్‌కు వచ్చే అధికారుల్లో కొందరు చేతివాటం ప్రదర్శిస్తూ ఒకప్పటి అత్యుత్తమ ఠాణా పేరుకు మకిలీ అంటిస్తున్నారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలో ఉన్న ఈ స్టేషన్‌లో తాజాగా జరుగుతున్న ఘటనలు పోలీస్‌స్టేషన్ ఖ్యాతిని మరింత దిగజారుస్తున్నాయి. ఫిర్యాదుదారుడు ఈ స్టేషన్‌కు వస్తే చాలు.. ఆ ఠాణా అధికారి తీరే 'సెప'రేటు'..నచ్చితే ఫిర్యాదులతో సరి.. లేదంటే కేసులే..స్టేషన్ వద్దే మధ్యవర్తి కేంద్రంగా లావాదేవీలు ఆ వ్యాపారాలకు ఆయనే అనధికారిక లైసెన్సు రాష్ట్రంలోనే ఆ ఠాణా ఓ ప్రత్యేకం.. అయినా రెండేళ్లుగా ఈ పీఎస్‌కు వచ్చే అధికారుల్లో కొందరు చేతివాటం ప్రదర్శిస్తూ ఒకప్పటి అత్యుత్తమ ఠాణా పేరుకు మకిలీ అంటిస్తున్నారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలో ఉన్న ఈ స్టేషన్‌లో తాజాగా జరుగుతున్న ఘటనలు పోలీస్‌స్టేషన్ ఖ్యాతిని మరింత దిగజారుస్తున్నాయి. ఫిర్యాదుదారుడు ఈ స్టేషన్‌కు వస్తే చాలు.. అయితే సెటిల్‌మెంటు.. లేకపోతే కేసు.. ఏదో ఒక రకం గా ఇరువర్గాలతో మాట్లాడడం, అవసరమైతే పీఎస్ పక్కనే కార్యాలయం ఏర్పా టు చేసుకొన్న ఓ మధ్యవర్తి ద్వారా ప్రతిరోజు ఈ అధికారి లావాదేవీలను కొనసాగిస్తూ వ్యవహారాన్ని చక్కబెట్టుకుంటున్నారు. ఇదంతా ముఖ్య అధికారి వరకు తెలిసినా వారు మాత్రం ఈ అధికారి విషయంలో పట్టింపు లేకుండా ఉన్నారు. తనకు గాడ్‌ఫాదర్‌లాంటి ముఖ్యమైన వ్యక్తి ఉండగా తనకేం భయం అంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చే స్తూ తన పరిధిలోఉన్న అక్రమ వ్యాపారాలన్నింటిని అనధికారికంగా నడిపించేలా చేస్తున్నారని పోలీస్‌స్టేషన్‌లోనే చెప్పుకుంటున్నారు. ఈ వారం రోజుల్లో ఓ స్పాసెంటర్‌లో జరిగిన వ్యవహారం తన దృష్టికి రావడంతో వారిపై రైడ్ చేసి పట్టుకుని బయట పడకుండా రెండుమూడు రో జులు దాచిపెట్టి ఆ తర్వాత కొందరి ఒత్తిడితో నామమాత్రంగా బయటపెట్టారు. ఈ వ్యవహారంలో స్పా సెంటర్ యజమాని నుంచి పెద్ద ఎత్తున నజరానా ముట్టినట్లు, అందుకే నామమాత్రపు కేసులతో వారికి వత్తాసు పలుకుతున్నారని, అసలు వ్యక్తులను వదిలేసినట్లుగా తా ణాలో ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే ఆర్థిక పరం గా పెట్టుబడులు పెట్టించుకుని మోసం చేసిన వారిపై తమ స్టేషన్‌కు ఫిర్యాదు రాగానే అవి తమకు డబ్బులు సంపాదించే ఆదాయవనరులా చూస్తారు. వెంటనే మోసం చేసిన వ్యక్తి దగ్గరకు వెళ్లి లక్షల్లో డబ్బులు దండుకుని ఈ కేసులు తమ పరిధిలోకి రావంటూ వేరే దగ్గరకి వెళ్లాలంటూ ఫిర్యాదుదారులకు సూచించడం, లేదా వేరే ఏదైనా కారణాలతో వారిని స్టేషన్ చుట్టూ తిప్పడం సాధారణమైంది. ఇలా.. ఒకట్రెండు కేసు లు కాదు.. ఇక్కడకు వచ్చే దాదాపు ఫిర్యాదుల్లో ఎక్కువశాతం కేసులుగా నమోదైనా అవి ఆలస్యంగా జరగడం, మరికొన్నింటికి ఎఫ్‌ఐఆర్‌లు కూడా నమోదు చేయకపోవడం, ఇంకొన్ని కేసుల్లో తమ సెటిల్‌మెంట్ పూర్తయ్యే వరకు ఆగి తాము అనుకున్న పని జరిగితే కేసు నీరుగార్చడం, ఒకవేళ అనుకున్నంత రాకపోతే కేసులను కట్టడం జరుగుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com